1

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

శనివారం | నవంబర్ 02, 2024 | www.navatelangana.com



డ్యూటీకి వెళ్లి... శవమై తేలాడు

నవ తెలంగాణ -మిర్యాలగూడ రూరల్

డ్యూటీకి అని వెళ్లిన వ్యక్తి సాగర్ కాలువలో శవమై తేలిన ఘటన శుక్రవారం మండలంలో చోటుచేసుకుంది. మండలంలోని తక్కేలపాడు గ్రామపంచాయతీ బండమీదిగూడెం గ్రామానికి చెందిన నారబోయిన హరికృష్ణ(32) పెద్దదేవులపల్లి లోని రెడ్డీస్ ఫ్యాక్టరీలో గురువారం తెల్లవారు జామున బైక్ పైడ్యూటీ కి వెళ్లాడు. సాయంత్రం వరకు హరికృష్ణ రాకపోవడంతో కుటుంబ సభ్యులు రెడ్డీస్ ఫ్యాక్టరీ, అత్తగారి ఇంటి వద్దఆరా తీయగా తమ వద్దకురాలేదని తెలిపారు. దీంతో కుటుంబ సభ్యులు సాగర్ ఎడమకాలువపై వెతుకుతుండగా వేములపల్లి సమీపంలో బ్రిడ్జి వద్ద సాగర్ కాల్వకట్టపై బైకు, చెప్పులు లభ్యమయ్యాయి. అనుమానంతో సాగర్ కాలువలో గాలించారు. సూర్యాపేట జిల్లా మేడారం వద్ద ఉదయం మృతదేహం లభించింది. హరికృష్ణ అత్తగారి గ్రామం పెద్దదేవులపల్లి. ఇటీవల భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతున్నట్లు, మృతి పై అనుమానాలు ఉన్నట్లు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.

బీసీల గర్జనకు ఆహ్వానం లేకపోవడం బాధాకరం

- డీసీసీబీ డైరెక్టర్ బంటు శ్రీనివాస్

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ పట్టణంలో బీసీల ఐక్యతను చాటే విధంగా ఈనెల 3న చేపట్టిన బీసీ గర్జనకు తనకు కనీసం ఆహ్వానం లేకపోవడం బాధాకరమని డీసీసీబీ డైరెక్టర్; సింగల్ విండో చైర్మెన్ బంటు శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశాడు. శుక్రవారం స్థానికంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ పట్టణంలో 25 ఏళ్లుగా బీసీ ఉద్యమంలో చురుగ్గా పాల్గొంటూ.. సుదీర్ఘ కాలంపాటు సింగిల్ విండో చైర్మెన్‌గా పనిచేశానన్నారు. బీసీలను ఐక్యపరిచేందుకు చేపట్టే కార్యక్రమాల్లో పార్టీలకతీతంగా అన్ని పార్టీల వారిని కలుపుకొని పోవాల్సిన నిర్వాహకులు కొందరికే అవకాశం కల్పించడం బాధాకరమన్నారు. ప్రొటోకాల్ ప్రకారం తాను మాత్రమే ప్రస్తుతం పదవిలో ఉన్నానని తనను కనీసం కార్యక్రమాలలోకి ఆహ్వానించకపోవడం అవివేకమన్నారు. ఇప్పటికైనా బీసీలు ఐక్యతను చాటేందుకు గాను అందర్నీ కలుపుకొని పోవాలని కోరారు.

తేమ శాతమున్న ధాన్యాన్ని..
వెంటనే కొనుగోలు చేయాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి
- నకిరేకల్,కట్టంగూర్,శాలిగౌరారం, ఆర్జాలబావిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు పరిశీలన

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి/నకిరేకల్/శాలిగౌరారం

సరైన తేమశాతంతో రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చినట్లయితే వెంటనే కొనుగోలు చేసి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుండి తరలించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ జిల్లాలోని పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి కొనుగోళ్లను పరిశీలించారు. ముందుగా ఆమె కట్టంగూరులో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. శాలిగౌరారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని, నకిరేకల్ మండలం చెన్నాళగడ్డ, నల్గొండ సమీపంలోని ఆర్జలబావి వద్ద ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె తనిఖీ చేశారు. కట్టంగూరు ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద లారీల సమస్య ఉందని నిర్వాహకులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, తక్షణమే అవసరమైన లారీలను ఏర్పాటు చేయాలని జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారిని ఆదేశించారు. ఆర్జాలబావి కొనుగోలు కేంద్రంలో 16 వేల క్వింటాళ్ల ధాన్యం ఉందని తెలుసుకున్న కలెక్టర్ రోజుకు 4000 క్వింటాళ్ల చొప్పున ధాన్యాన్ని కొని తరలించే విధంగా స్థానిక ఆర్డీఓ అక్కడే ఉండి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులు ధాన్యం అమ్మే విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఆయా కేంద్రాల వారిగా తగు ఆదేశాలను జారీ చేస్తామని చెప్పారు. ఏవైనా సమస్యలు ఉంటే జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబర్ 9963407064 నంబర్ కు ఫోన్ చేసి తెలియజేయాలన్నారు.



శాలిగౌరారం

ఆరబెట్టిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలి

నకిరేకల్ : సరైన తేమశాతంతో ఉన్న ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చినట్లయితే వెంటనే కొనుగోలు చేసిఆ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుండి తరలించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. నకిరేకల్ పట్టణంలోని చీమల గడ్డ పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఆ కేంద్రానికి ఎక్కువ తేమతో ఉన్న ధాన్యాన్ని రైతులు కేంద్రానికి తీసుకురాగా కలెక్టర్ రైతులతో మాట్లాడారు. ధాన్యాన్ని ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, ఈ విషయంలో కొనుగోలు కేంద్రం నిర్వాహకులతో పాటు వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వం ధాన్యానికి ప్రకటించిన మద్దతు ధర వచ్చేందుకు రైతులు ధాన్యాన్ని ఆరబెట్టి తీసుకురావడంతో పాటు శుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హరీష్, జిల్లా సహకార శాఖ అధికారి పత్యా నాయక్ ఉన్నారు.



నకిరేకల్‌లో

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి
ఇంటింటి సామాజిక సర్వే పటిష్టంగా నిర్వహించాలి : కలెక్టర్

శాలిగౌరారం : ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని నూతన కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. శుక్రవారం మండలంలో ఆమె పర్యటించారు. ధాన్యం సేకరణ పై పౌరసరఫరాల శాఖ అధికారులతో సమీక్షించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన టార్పాలిన్లు, తూకం, తేమ కొలిచే యంత్రాలు,ఇతర అన్ని రకాల సామగ్రిని సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు పంపించాలన్నారు. అనంతరం ఇంటింటి కుటుంబ సర్వే ను ఆమె పరిశీలించి మాట్లాడుతూ సమగ్ర కులగణన కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని, స్పెషల్ ఆఫీసర్లు,అధికారులు తప్పనిసరిగా ఈ కార్యక్రమానికి హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్, మాన్యనాయక్, తహసీల్దార్ పి.యాదగిరి, ఎంపీడీవో జ్యోతి లక్ష్మి,ఎంపీవో పద్మ, ఏపీఎం జానకి,సూపర్‌వైజర్లుఎమ్ డి. అజహర్,ఎస్.రాజు, గంజి రాంబాబు, మేడే రాములు, ఎన్యూమరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

వర్షానికి ధాన్యం కొట్టుకుపోవడంతో..
పీఏసీఎస్ ఎదుట ధర్నా

నవతెలంగాణ-చిట్యాల

మండలంలోని వెలిమినేడు గ్రామంలో ఇటీవల కురిసిన వర్షానికి ధాన్యం కొట్టుకుపోయి రైతులు నష్టపోవడంతో శుక్రవారం సీపీఐ(ఎం)ఆధ్వర్యంలో వెలిమినేడులో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఎదుట ధర్నా నిర్వహించారు. పీఏసీఎస్ బ్యాంక్ సీఈవో రాజురెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) నాయకులు దేశబోయిన నరసింహ మాట్లాడుతూ ఐకేపీ అధికారులు సింగిల్ విండో పాలకవర్గం నిర్లక్ష్యంతో రైతులు తెచ్చిన ధాన్యానికి పట్టాలు లేక, కనీస వసతులు ఏర్పాటు చేయడం లేదని విమర్శించారు. దీంతో అకాల వర్షాలకు రైతులు కష్టపడి పండించిన ధాన్యం నేలపాలు అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తడిసిన ప్రతి గింజలు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో



పంది నరేష్, మోహన్ రెడ్డి, నేల కుంటి నరసింహ, నాతి కిరణ్, కూరాకు ల బాలు,ఆరూరి సాంబయ్య, నరసింహ, దాసరి బిక్షమయ్య తదితరు పాల్గొన్నారు.

మద్దతు ధర పొందండి

- ఎమ్మెల్యే వీరేశం

నవతెలంగాణ -నకిరేకల్

ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తమ ధాన్యాన్ని తీసుకువచ్చి రైతులు మద్దతు ధర పొందాలని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని కడపర్తి గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం కృషి చేస్తుందని తెలిపారు. సన్నాలకు క్వింటాకు రూ. 500 బోనస్ ఇస్తుందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులు దళారీల మాటలు నమ్మకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్ముకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ నాగులంచ వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నకిరేకంటి ఏసు పాదం, నాయకులు పాటి యాదగిరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నేడు డీసీసీ విస్తృత స్థాయి సమావేశం

- హాజరుకానున్న మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలు
- డీసీసీ అధ్యక్షుడు శంకర్ నాయక్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

జిల్లా కాంగ్రెస్ కమిటీ విస్తృత స్థాయి సమావేశం శనివారం ఉదయం 11 గంటలకు నల్గొండ జిల్లా కేంద్రంలోని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కులగనణ, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకి సంబంధించి ఈ సమావేశంలో చర్చించడం జరుగుతుందని పేర్కొన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే జిల్లా కాంగ్రెస్ కమిటీ విస్తృతస్థాయి సమావేశంలో రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎంపీలు కుందూరు రఘువీర్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొంటారని తెలిపారు. జిల్లా కాంగ్రెస్ విస్తృతస్థాయి సమావేశానికి జిల్లాలోని కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యేలు, డీసీసీబీ చైర్మెన్, డీసీఎంఎస్ చైర్మెన్, కార్పొరేషన్ చైర్మెన్లు, మున్సిపల్ చైర్మెన్లు, మార్కెట్ కమిటీ చైర్మెన్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, మండల కాంగ్రెస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ ఎంపీపీలు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

లక్ష్మీనరసింహాస్వామి కల్యాణ మహోత్సవం

- హాజరైన ఎంపీ, ఎమ్మెల్యే, ఐఏఎస్ శరత్‌నాయక్

నవతెలంగాణ-మిర్యాలగూడ

దామరచర్ల మండలంలోని వాడపల్లి గ్రామంలో కొలువైన లక్ష్మీనరసింహాస్వామి ఆలయంలో శుక్రవారం స్వామివారి కల్యాణాన్ని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కల్యాణ మహోత్సవంలో ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డి దంపతులు, జాతీయ గిరిజన విద్యార్థుల విద్యాసంఘం స్టీరింగ్ కమిటీ సభ్యులు అడావత్ శరత్‌నాయక్ దంపతులు పాల్గొని స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వారికి పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి మాలధారణ చేపట్టిన



భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు న్యాయమూర్తి వేణు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కెతావత్ శంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని...
రెవెన్యూ అధికారులు స్వాధీనం

నవతెలంగాణ-నాంపల్లి

పేదలకు ఇచ్చిన ప్రభుత్వ భూమిని కొంతమంది కొనుగోలు చేసి రెవెన్యూ అధికారుల అండదండలతో ఆ భూమిని రికార్డులలో పట్టా భూమిగా మార్పు చేసి రిజిస్ట్రేషన్ చేసుకున్న భూమిని నాంపల్లి రెవెన్యూ అధికారులు శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. మండలంలోని చిట్టెంపహాడ్ గ్రామ పరిధిలోని సర్వేనెంబర్ 11 లో గతంలో ఇదే గ్రామానికి చెందిన నలుగురు పేద కుటుంబాల వారికి నాలుగు ఎకరాల ఆరు గుంటల భూమికి ప్రభుత్వం పట్టాలు ఇచ్చింది. ఈ భూమి అదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తుల సహకారంతో ఆ భూమి పట్టాలు కలిగిన రైతుల వద్ద నుండి తక్కువ ధరకు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ధరణి రావడానికి ముందు కొనుగోలు చేసి పట్టా చేయించుకున్నారు. ఆ డాక్యుమెంట్ ఆధారంగా మరో ఇద్దరు కొనుగోలు చేసి పట్టాలు మార్చుకున్నప్పటికీ రెవెన్యూ రికార్డులలో పట్టాదారు పేర్లు మారలేదు. ఆ భూమిని సాగు చేసిన వారు కూడా ఎవరు లేరు. ఆ భూమి నాంపల్లి - హైదరాబాద్ ప్రధాన రహదారి వెంట ఉండడంతో ప్రస్తుతం ఈ భూమి బహిరంగ మార్కెట్లో ఎకరం 80 లక్షల నుండి కోటి రూపాయల వరకు పలుకుతుండడంతో ఆ భూమిపై కన్నేసిన చిట్టెంపహాడ్ గ్రామానికి చెందిన కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ధరణి పోర్టల్ వచ్చిన సందర్భంగా ధరణిలో రికార్డులను ఎంట్రీ చేస్తున్న సమయంలో కొందరు రెవెన్యూ అధికారుల సహాయంతో ఆ నాలుగు ఎకరాల ఆరు గుంటల ప్రభుత్వ భూమిని పట్టా భూమిగా మార్పు చేయించి ధరణి పాస్ పుస్తకాలు పొందారు . ఈ విషయంపై గ్రామానికి చెందిన కొందరు జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో విచారణ జరిపిన అధికారులు ప్రస్తుతం పట్టా కలిగిన వ్యక్తులకు, గతంలో ప్రభుత్వం అసైన్డ్ పట్టాలు ఇచ్చిన వ్యక్తులకు మూడు పర్యాయములు నోటీసులు ఇచ్చి వారి నుండి ఎటువంటి స్పందన రాకపోవడంతో శుక్రవారం పోలీసుల సహకారంతో ఆ భూమిలో అది ప్రభుత్వ భూమి అని తెలిసే విధంగా హెచ్చరిక బోర్డు నాటి భూమిని స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ దయాకర్ రెడ్డి, సర్వేయర్ రాణా ప్రతాప్, పోలీసు సిబ్బంది, రెవెన సిబ్బంది పాల్గొన్నారు.



తిరిగి స్వాధీనం చేసుకున్నాం
గుగులోతు దేవ సింగ్, తహసిల్దార్ నాంపల్లి

ప్రభుత్వం నిరుపేదలకు ఇచ్చిన భూమిని ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా రియల్ ఎస్టేట్ వ్యాపారులు కొనుగోలు చేయడంతో ఆ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం జరిగింది. స్వాధీన పంచనామా రిపోర్ట్ జిల్లా కలెక్టర్ కు సమర్పించి ప్రభుత్వ భూమి అక్రమంగా పట్టా చేయించుకున్న వారి పేర్లను రికార్డుల నుండి కూడా త్వరలో తొలగించడం జరుగుతుంది.

పీహెచ్‌సీ సబ్ సెంటర్‌లో
డీఎంహెచ్ఓ తనిఖీ

నవతెలంగాణ-చిట్యాల

మండలంలోని వెలిమినేడు పీహెచ్‌సీ పరిధిలోగల గుండ్రాంపల్లి సబ్ సెంటర్‌ను నలగొండ డీఎంహెచ్ఓ పుట్ట శ్రీనివాస్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆశా వర్కర్ల వద్ద ఉన్న రిపోర్టులను, రికార్డ్స్ తనిఖీ చేశారు. సీజనల్ వ్యాధుల వల్ల అవగాహన కల్పిస్తూ తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. అనంతరం గ్రామంలో నూతనంగా



నిర్మించే సబ్ సెంటర్‌ను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పబ్బు నరసింహ, ఏఎస్ఎంలు హేమలత, మల్లమ్మ, సాయివాణి, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) నాయకులు వేముల ఎల్లయ్య మృతి

- నివాళులర్పించిన సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి

నవతెలంగాణ-మునుగోడు

మునుగోడు మండల కేంద్రానికి చెందిన సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు వేముల లింగస్వామి తండ్రి వేముల ఎల్లయ్య గత కొంతకాలంగా అనారోగ్యానికి గురై మృతి చెందారు. గురువారం ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య ఎల్లయ్య భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం, మండల కార్యదర్శి సాగర్ల మల్లేష్, మండల కమిటీ సభ్యులు మిర్యాల భరత్, యాసరాని శ్రీను, వరికప్పల ముత్యాలు, పగిళ్ల మధు, వేముల రాములు, యాట యాదయ్య, వంటపాక రమేష్ తదితరులు ఉన్నారు.



మునుగోడు



మాడుగులపల్లి

సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు నారాయణరెడ్డి మృతి

మాడుగులపల్లి : మండలంలోని మర్రిగూడెం గ్రామంలో సీపీఐ(ఎం) మండల సీనియర్ నాయకులు దేవిరెడ్డి అశోక్ రెడ్డి తండ్రి దేవిరెడ్డి నారాయణ రెడ్డి గురువారం రాత్రి అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి శుక్రవారం నారాయణరెడ్డి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాప సానుభూతిని తెలియజేశారు. వారి వెంట నర్సిరెడ్డి, పాదూరి గోవర్ధన, పుల్లెంల శ్రీకర్ పాల్గొన్నారు.

లైంగిక దాడికి యత్నించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-వేములపల్లి

గిరిజన మహిళపై లైంగిక దాడికి ప్రయత్నించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు పరశురాములు డిమాండ్ చేశారు.. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని లక్ష్మీదేవిగూడెం గ్రామంలో ఎస్టీ మహిళపై కాంగ్రెస్‌కి చెందిన కృష్ణయ్య లైంగిక దాడికి ప్రయత్నించి పది రోజులు అవుతున్నా ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. మనస్థాపంతో పురుగుల మందు సేవించి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితురాలికి రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, దాడికి ప్రయత్నించిన వ్యక్తి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదుచేసి తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ మండల కమిటీ సభ్యులు తక్కెళ్ళపల్లి శ్యాంకుమార్ తదితరులు ఉన్నారు.

మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలి

చిన్నారులపై, మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని ఐద్వా మండల కార్యదర్శి అనిరెడ్డి మాధవి అన్నారు. శుక్రవారం మండలంలోని బుగ్గబాయ్ గూడెంలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో మహిళల పట్ల దాడులు పెరుగుతున్నప్పటికీ పాలకులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. చిన్నారులకు మహిళలకు రక్షణ కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల కార్యదర్శి దేవి, నాగలక్ష్మి ,నాగమ్మ మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-చిట్యాల

కొనుగోలు కేంద్రాల్లో తడిసి మెలకెత్తిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసి, రైతులను ఆదుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య డిమాండ్ చేశారు. మండలంలోని చిన్న కాపర్తి గ్రామంలో వర్షాలకు తడిసి మెలకెత్తిన ధాన్యాన్ని శుక్రవారం సీపీఐ(ఎం), రైతు సంఘాల నాయకులు పరిశీలించి, రైతులతో మాట్లాడారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రోజులు గడుస్తున్నా కాంటాలు వేయకపోవడంతో రైతులు పడిగాపులు కాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో పేరుకే సింగిల్ విండోలు, ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు తప్ప కాంటాలు ఎక్కడిక్కడ నిలిపి వేశారన్నారు. కాంటాలు వేసి దలారీల ద్వారా ధాన్యం ఎగుమతులు పెంచక పోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మల్లం మహేష్, మండల కార్యదర్శి అరూరి శ్రీను, రైతు సంఘం మండల అధ్యక్షులు లడే రాములు, నాయకులు కోనేటి రాములు, రూపని ఇద్దయ్య, లోడే విష్ణుమూర్తి,రుద్రారపు బిక్షం, వీరమళ్ళ చంద్రయ్య పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ ఆధ్వర్యంలో..తడిసిన ధాన్యం పరిశీలన

బుధవారం కురిసిన అకాల వర్షాలకు మండలంలోని వెలిమినేడు గ్రామ పరిధిలో గల ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొట్టుకొని పోవడంతో పాటు తడిసి ముద్దయిన ధాన్యాన్ని బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు అరూరి శ్రీశైలం సందర్శించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొసైటీ పాలకవర్గం, అధికారుల అసమర్ధత వల్ల రైతులు నష్టపోయారన్నారు. తడిసిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దేవి రెడ్డి సుధాకర్ రెడ్డి, బొంతల రామకృష్ణారెడ్డి, నాతి శ్రీనివాసు, బైకాని నరసింహ, ఏనుగు శ్రీకాంత్‌రెడ్డి, కొలను యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీసీ సంఘాల ఉమ్మడి అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని వినతి

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ సంఘాల ఉమ్మడి అభ్యర్థిగా బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సర్నాల వెంకన్నకు మద్దతు తెలిపాలని కోరుతూ బీసీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు వినతిపత్రం అందజేశారు. ఇప్పటికైనా బహుజన వర్గాలు చైతన్యవంతమై, బహుజన ఉపాధ్యాయులంతా ఏకతాటిపై బీసీ అభ్యర్థిని బలపరుస్తూ మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని అభ్యర్థించారు. కలిసిన వారిలో ఉపాధ్యాయ నాయకులు గుడిపాటి కోటయ్య, అర్వ అశోక్, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కట్టెబోయిన సైదులు, షేక్ ఉస్మాన్, నడ్డి శివకృష్ణ, తదితరులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

నవతెలంగాణ-వేములపల్లి

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం చెందిన సంఘటన మండలంలోని శెట్టిపాలెం సమీపంలో అద్దంకి నార్కట్‌పల్లి రహదారిపై శుక్రవారం ఉదయం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ...సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామానికి చెందిన గునిరెడ్డి శ్రీనివాసరెడ్డి (36) మిర్యాలగూడ నుండి వేములపల్లి వైపు ద్విచక్ర వాహనంపై వస్తుండగా వెనుక నుండి లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మండలంలోని తిమ్మారెడ్డిగూడెం గ్రామంలో తన అక్కను పండగకు తీసుకురావడం కోసం వెళుతుండగా ప్రమాదం చోటు చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నప్పుడు పోలీసులు తెలిపారు.

బుద్ధ వనంలో ఘనంగా దీపోత్సవం

నవతెలంగాణ-నాగార్జునసాగర్

తెలంగాణ టూరిజం నాగార్జునసాగర్‌లో నిర్మించిన బుద్ధ వనంలో శుక్రవారం దీపోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సిద్ధార్థుడు జ్ఞానోదయం పొంది మొదటిసారి కపిలవస్తునగరానికి వచ్చిన సందర్భంలో ప్రజలు దీపాలు వెలిగించి స్వాగతం పలికిన సందర్భాన్ని బౌద్ధులు ,బౌద్ధ అభిమానులు దీపోత్సవం, దీప దానోత్సవం అని ఘనంగా జరుపుకుంటారు. ప్రతిఏటా దీపావళి జరుపు కునే కార్తీక మాసం అమావాస్య రోజునే బౌద్ధులు ఈ ఉత్సవాన్ని జరుపుకుంటారు. ఈ దీపోత్సవం సందర్భంగా బుద్ధ వనంలో రంగురంగుల విద్యుత్ దీపాలతో మహాస్థూపాన్ని వివిధ భాగాలను అలంకరించారు. అశోక చక్రం వద్ద దీపాలను వెలిగించి దీపాలతో మహాస్థుపం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బుద్ధవనం ఓఎస్‌డి సుదన్ రెడ్డి, బుద్ధిష్టి సొసైటీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు పరంధాములు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
శనివారం | నవంబర్ 02, 2024 | www.navatelangana.com

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



నవతెలంగాణ-చివ్వెంల

అత్తగారింట్లో దీపావళి పండుగ సంతోషంగా జరుపుకొని తన ఇంటికి బయలుదేరుతుండగా రోడ్డుపై పోసిన వరి ధాన్యం కుప్పను తప్పించబోయి మోటార్ సైకిల్ అదుపు తప్పి యువకుడు మృతి చెందిన ఘటన మండల కేంద్రంలో గురువారం రాత్రి చోటు చేసుకుంది. మండల ఎస్సై కనక రత్నం తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం రాత్రి 9 గంటల ప్రాంతంలో ఆత్మకూరు ఎస్ మండలంలోని తుమ్మల పెన్‌పహాడ్ గ్రామానికి చెందిన పిడమర్తి నాగరాజు(26) చందుపట్లలోని తన అత్త గారింట్లో పండుగ జరుపుకొని తిరిగి ఒక్కడే తన మోటార్ సైకిల్ (టీఎస్ 29జీ 0849)పై తన ఇంటికి వెళ్లుచుండగా మార్గమధ్యలో వట్టి ఖమ్మం పహాడ్ ఫ్లైఓవర్ దగ్గర సర్వీస్ రోడ్‌లో వెళ్తుండగా వడ్ల రాశిని తప్పించ బోయి డీవైడర్‌కు ఢీ కొట్టాడు. ఈఘటనలో నాగరాజుకు తీవ్రగాయలై అక్కడిక్కడే మరణించాడు. మృతుని తండ్రి వెంకన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై కనక రత్నం వెల్లడించారు. మృతునికి 8 నెలల క్రితం వివాహము అయినది.

'రావూరి రంగయ్య సేవలు చిరస్మరణీయం'

నవతెలంగాణ-కోదాడరూరల్



రావూరి రంగయ్య సేవలు చిరస్మరణీయం అని పలువురు శుక్రవారం కొనియాడారు. ఈ సందర్భంగా రావురి రంగయ్య మూడవ వర్ధంతి సందర్భంగా వారి సతీమణి రావూరి లక్ష్మీ ప్రజల ఉపయోగం కొరకు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి, రూరల్ పోలీస్ స్టేషన్, డీఎస్పీ కార్యాలయం, టౌన్ పోలీస్ స్టేషన్, ఎమ్మార్వో కార్యాలయం, చిమిర్యాల గ్రామపంచాయతీ విసిటింగ్ 10 సెట్‌ల కుర్చీలను పంపిణీ చేశారు. గతంలో కూడా రావూరి రంగయ్య పేరు మీద అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అధికారులు ఆమెను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రావూరి రవీంద్ర, రావూరి రాజేంద్ర, అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

దోపిడిరాజ్యం పోవాలి.. కష్టజీవుల రాజ్యం రావాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి



నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

దోపిడిరాజ్యం పోయి కష్టజీవుల రాజ్యం రావాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని అమరవరం గ్రామంలో పార్టీ మండల మహాసభ చింతకుంట్ల వీరయ్య జెండా ఆవిష్కరణతో ప్రారంభం అయినాయి. తంగెళ్ళ వెంకటచంద్ర, ఎస్‌కె కాశీం అధ్యక్షవర్గంగా ప్రారంభం అయిన ఈ మహాసభకు హాజరై మల్లు నాగార్జునరెడ్డి మాట్లాడారు. ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాల్లో పెట్టుబడిదారీ వ్యవస్థకు వ్యతిరేకంగా సోషలిస్టు రాజ్యాలు ఆవిర్భవిస్తున్నాయని తెలిపారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్లకు మాఫీల రూపంలో దోచిపెట్టి సామన్యుల నుండి పన్నుల రూపంలో వసూలు చేస్తోందని విమర్శించారు. ప్రజా వ్యతిరేక పాలన సాగించిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో అధికారం కోల్పోయి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది అని అన్నారు. ఆరు గ్యారంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయకపోతే పోరాటాలు చేయక తప్పదు అని హెచ్చరించారు. మహిళల కోసం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు సౌకర్యాన్ని గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉపయోగపడేలా అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని అని అన్నారు. ఇండ్ల స్థలాలు, రేషన్ కార్డులు, రుణమాఫీ పూర్తిస్థాయిలో అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నాగారపు పాండు, కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి, దుగ్గి బ్రహ్మం, మండల కార్యదర్శులు పోసనబోయిన హుస్సేన్, బాలునాయక్, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు రాంబాబు, ఉపాధ్యాక్షులు శీలం శ్రీను, మండల కమిటీ సభ్యులు సైదా, నర్సింహాచారి, కొప్పుల నాగమ్మ, యల్లంశెట్టి వీరస్వామి, చందాల బిక్షం, ఆవుల సైదులు, నెట్టెం వెంకటేశ్వర్లు, పిన్నపురెడ్డి వెంకటరెడ్డి పాల్గొన్నారు.

మతిస్థిమితంలేని వ్యక్తి బావిలో పడి మృతి



నవతెలంగాణ-కోదాడరూరల్

మతిస్థిమితం లేని కారణంగా బావిలో పడి వ్యక్తి మృతి చెందిన ఘటన శుక్రవారం మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని రెడ్లకుంట గ్రామానికి చెందిన మల్లెల పాపారావు(29) అను వ్యక్తికి మతిస్థిమితం బాగలేక ఎర్రగడ్డ ఆస్పత్రిలో అతని తల్లితండ్రులు చికిత్స చేయించి మందులు వాడుతున్నారు. అయినప్పటికీ ప్రతిరోజూ అతను పిచ్చిగా ప్రవర్తిస్తూ గ్రామంలో తిరుగుతూ ఉంటాడు. అప్పుడప్పుడు నేను చస్తాను అంటూ ఇంటి నుండి బయటకు వెళ్ళి రెండు రోజులకు మళ్ళీ తిరిగి వస్తుంటాడు. అక్టోబర్ 27వ తేదీన ఆదివారం రోజు ఇంటి నుండి బయటకు వెళ్ళి తిరిగి ఇంటికి రాలేదు. ఊరు మొత్తం వెతికినా జాడ లేకపోవడంతో గ్రామా శివారులో అమరబోయిన వెంకటేశ్వర్లు వ్యవసాయ బావిలో చనిపోయి నీళ్ళలో శవం పైకి తెలీ ఉబ్బి, వాసన వస్తూ పురుగులు పట్టి ఉండగా అమరబోయిన బాలకృష్ణ చూసి గ్రామస్థులకు సమాచారం ఇచ్చినాడు. మృతుడి తండ్రి మల్లెల రామారావు తన కొడుకుకి మతిస్థిమితం సరిగా లేక బావిలో వెళ్ళి నీళ్ళలో మునిగి చనిపోయినాడని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి తెలిపారు.

'టీడీపీకి పూర్వ వైభవం ఖాయం'

నవతెలంగాణ-చిలుకూరు

రానున్న రోజులలో తెలుగుదేశం పార్టీకి తెలంగాణలో పూర్వ వైభవం రావడం ఖాయమని తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు కొల్లు నరసయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ చేసిన అభివృద్ధి తప్ప ఏ పార్టీ అధికారంలోకి వచ్చిన అభివృద్ధి జరగలేదన్నారు. తిరిగి మళ్లీ తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైన ఉన్నదన్నారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించి ప్రతి ఒక్కరూ ఆయా పార్టీలను వదిలి తిరిగి తెలుగుదేశం పార్టీలో చేరి సభ్యత్వం తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల నాయకులు దొడ్డ గురవయ్య కొండ సోమయ్య కొల్లు సత్యనారాయణ పార్టీ కార్యకర్తలు ఎస్కే మౌలానా మరీదు శ్రీను పాల్గొన్నారు.

కళాకారులకు భజన డ్రెస్సులు పంపిణీ

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండలం గుండెపురి గ్రామ హనుమాన్ భజన భక్త మండలి సభ్యులు అడగగానే రూ.20 వేల విలువైన భజన డ్రెస్సులను గుండెపూరి రామలింగేశ్వర స్వామి ఆలయంలో భజన భక్తులకు తెలంగాణ రాష్ట్ర ఉద్యమ గాయకులు మద్దెల సందీప్ అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గాయకులు పాలకుర్తి శ్రీకాంత్, ఆలయ చైర్మన్ పాలకుర్తి ఉపేందర్, భజన మాస్టర్ చిరంజీవి హనుమాన్ భజన భక్తమండలి సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

యువకుడి అదృశ్యం కేసు నమోదు

నవతెలంగాణ-ఆత్మకూర్(ఎస్)

గత నెల 29న ఇంట్లో నుండి బయటకు వెళ్లిన వ్యక్తి కనిపించకుండా పోవడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు జరుగుతున్నట్లు ఏఎస్ఐ శంకర్ నాయక్ తెలిపారు. వివరాల ప్రకారం మండల పరిధిలోని కోటపాడు గ్రామానికి చెందిన షేక్ లతీఫ్ (25) గ్రామంలో వ్యవసాయ కూలిగా పనిచేస్తూ జీవిస్తున్నాడు. లతీఫ్‌తో పాటు మరో ఇద్దరు అన్నలు ఉండగా తల్లిదండ్రులు ఐదారు సంవత్సరాల క్రితం మృతి చెందడంతో ఒక్కడే గ్రామంలో ఉంటున్నాడు. కాగా గత నెల 29న తనకు డబ్బులు అవసరం ఉన్నాయని లతీఫ్ సోదరుడు మహబూబ్ అలీని కోరగా సూర్యాపేటకు వచ్చి తీసుకు వెళ్ళని చెప్పడంతో అదే రోజు సాయంత్రం బయటికి వెళ్లిన లతీఫ్ ఆచూకీ లేకపోవడంతో బంధువుల ఇండ్లలో, స్నేహితులలో వెతికినా ఆచూకీ లేకపోవడంతో మహబూబ్ అలీ స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్టేషన్ హౌస్ ఆఫీసర్ శంకర్ నాయక్ తెలిపారు.

వరకట్న వేధింపుల కేసు నమోదు

నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్

పెళ్లి అయిన ఆరు నెలల నుండి వరకట్నం తీసుకురావాలంటూ వేధింపులకు గురి చేస్తున్నాడని ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం మండల పరిధిలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన షేక్ రేష్మకు ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం చిరుమర్రి గ్రామానికి చెందిన షరీఫ్‌తో 13 నెలల క్రితం వివాహం జరిగింది. వివాహం అనంతరం ఆరు నెలలు సాఫీగా జరిగిన సంసారం ఆరు నెలల తర్వాత అదనపు కట్నం తీసుకురావాలని వేధింపులకు గురి చేస్తున్నాడు. రేష్మ ఫిర్యాదు మేరకు షరీఫ్‌తో పాటు షరీఫ్ తల్లిదండ్రులు అక్కలపై వరకట్న వేధింపుల కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్టేషన్ హౌస్ ఆఫీసర్ రత్నావత్ శంకర్ నాయక్ తెలిపారు.

ఇందిరా గాంధీ వర్ధంతి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోనే కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు భారత ప్రధానిగా దేశానికి ఇందిరా గాంధీ చేసిన సేవలు కొనియాడారు అనంతరం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు

చిన్నారిని అశీర్వదించిన మాజీమంత్రి జగదీశ్ రెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

టివి 5 రిపోర్టర్ పగిళ్ళ శేఖర్-మానసల కుమారుడు వేదాంశ్ మొదటి పుట్టినరోజు వేడుకలో పాల్గొన్న మాజీమంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి వారిని ఆశీర్వదించారు. శుక్రవారం స్థానిక బాలాజీ కన్వెన్షన్ హాల్లో జరిగిన కార్యక్రమంలో ఆయన చిన్నారిని ఆశీర్వదించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

పకడ్బందీగా ఇంటింటి సర్వే చేపట్టాలి

- జిల్లా అదనపు కలెక్టర్ పి. రాంబాబు



సూర్యాపేటలో...

నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లాలో పకడ్బందీగా ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు. శుక్రవారం స్థానిక క్రిష్ణ కాలనిలో నిర్వహిస్తున్న ఇంటింటి సర్వే ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కొన్ని ఇండ్లను సందర్శించి అతికించిన స్టిక్కర్ను పరిశీలించారు. వారి కుటుంబ వివరాలను అడిగి తెలుసుకున్నారు. సమగ్ర సర్వేలో ప్రజల సహకారం ఎంతో అవసరం అన్నారు. మున్సిపల్ పరిధిలోని అన్ని ఏర్పాట్లు పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ను ఆయన ఆదేశించారు. ప్రతి ఇంటికి ఎన్యుమరెటర్లు వెళ్లి నిర్ణీత ప్రొఫార్మాలో సర్వే వివరాలను నమోదు చేయాలన్నారు. సర్వే పూర్తయిన ఇంటికి స్టిక్కర్లను అతికించాలన్నారు. ఇంటి జాబితా ఫారంలో అన్ని ప్రశ్నలకు నమోదు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ఆర్ ఐ శ్రీధర్, డిలింగ్ అసిస్టెంట్ గోపారపు రాజు, గౌసిద్దీన్ పాల్గొన్నారు.

సర్వేకు ప్రజలు సహకరించాలి: మున్సిపల్ కమిషనర్ బోల్ల శ్రీనివాస్

సామాజిక ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ కుల సమగ్ర కుటుంబ సర్వేకు వొచ్చే ఎన్యుమరేటర్లకు, అధికారులకు పూర్తి సమాచారాన్ని అందించి ప్రజలు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ బోల్ల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం స్థానిక ఎస్‌వి డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో జరిగిన ఎన్యుమరేటర్ల శిక్షణ, మెటీరియల్ పంపిణి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్ ద్దార్ ఎండీ.రుక్నొద్దీన్ , యం.ఇ.ఓ.శ్రీనివాస్ గౌడ్ ,ఎంపీఎస్ ఓ సందీప్, మున్సిపల్ ఇ.ఇ యం. కిరణ్, డీలింగ్ అసిస్టెంట్ గోపారపురాజు, మాస్టర్ ట్రేనీస్ శ్రీధర్ రెడ్డి,నర్సిమ రావు, ఉపేందర్, మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ సార గండ్ల శ్రీనివాస్, యమ్. డీ. గౌసుద్దీన్, ఎస్.ఎస్.ఆర్. ప్రసాద్,ఇండ్ల మనోజ్ తదితరులు పాల్గొన్నారు.



సూర్యాపేటలో...

తిరుమలగిరి: సామజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వేలో భాగంగా శుక్రవారం తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని మాలిపురంలోని 7వ వార్డ్‌లో జరుగుచున్న సర్వేను రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ వేణుమాదవ్ రావు పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ సమగ్ర కుటుంబ సర్వే పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమములో తహసీల్దార్ హరిప్రసాద్, మునిసిపల్ కమిషనర్ మామిడి బుచ్చిబాబు, డిప్యూటీ తహసీల్దార్ జాన్ మహమ్మద్,ఎంపీఎస్‌ఓ ఎన్యుమారేటర్స్, మాస్టర్ ట్రైనర్స్, తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్: మండల కేంద్రంలోని రైతు వేదికలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై ఎన్యూమరెటర్లకు, సూపర్వైజర్లకు శుక్రవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ లాలునాయక్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వెంకటేశ్వర్లు, ఎంఈఓ రవి, ఏపిఓ రవి, ఎంపిఓ సంజీవ్, ఏపిఎం అజయ్ నాయక్, ఇరిగేషన్ ఏఈ లింగయ్య, ఆర్డబ్లుఎస్ శ్రీనివాస్, వివిధ విభాగాల నుండి ఎంపిక చేసిన ఎన్యుమరెటర్లు, సూపర్వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

మునగాల: మండలంలో సమగ్ర కుటుంబ సర్వేను సకాలంలో పూర్తి చేయాలని కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ సూచించారు. శుక్రవారం మునగాల బరాఖత్ గూడెంలో ఇంటింటా డోర్ స్టిక్కర్ అందించే కార్యక్రమాన్ని పరిశీలించి మాట్లాడారు. ఈ నెల 6వ తేదీ నుంచి సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ మ రియు కుల సర్వే ను పకడ్బందిగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ



చిలుకూరులో...

కార్యక్రమంలో తహసీల్దార్ వలిగొండ ఆంజనేయులు ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, ఎంపిఓ. డి.శ్రీనివాస్ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ నా రపరాజు రామారావు,మునగాల. బరాఖత్ గూడెం గ్రామ పంచాయతీ సెక్రటరీలు చంద్రశేఖర్, శ్వేతా మరియు ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.

చిలుకూరు: సమగ్ర కుటుంబ సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలని కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించడంతో ఇంటి నెంబర్లను పరిశీలన చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో గిరిబాబు ఎంపీవో జగదీష్ మండల ఆర్ ఐ లు ఎం సీతయ్య శ్వేత ఏ ఎస్ ఓ అశోక్ గ్రామ కార్యదర్శి షరీఫుద్దీన్ అంగన్వాడీ టీచర్ కవిత పాల్గొన్నారు.

అర్వపల్లి: సమగ్ర ఇంటింటి సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని సూర్యాపేట ఆర్డీవో వేణుమాధవ్ అన్నారు. మండలంలోని జాజిరెడ్డిగూడెం గ్రామంలో ఆయన ఆకస్మికంగా సందర్శించి పరిశీలించి మాట్లాడారు. ఆయన వెంట మండల తహసిల్దార్ జై శ్రీనివాసులు, ఎన్యుమరేటర్లు, పంచాయతీ కార్యదర్శి నాగయ్య సిబ్బంది ఉన్నారు.

నేర పరిశోనలో కోదాడ డీఎస్పీకి ప్రత్యేక గుర్తింపు

- కేంద్ర హోం మంత్రి దక్షత పతకాన్ని ప్రకటింపు



నవతెలంగాణ-కోదాడరూరల్

జాతీయ సమైక్యత దినోత్సవం సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా కేంద్ర ప్రభుత్వ హోం మంత్రిత్వ శాఖ నేర పరిశోధనలో అత్యున్నతమైన ప్రతిభా పాటవాలకు గుర్తింపుగా కోదాడ సబ్ డివిజన్ డీఎస్పీ మామిళ్ళ శ్రీధర్ రెడ్డికి 2024 సంవత్సరానికి కేంద్ర హోం మంత్రి దక్షత పతాకాన్ని ప్రకటించింది. 1998 నవంబర్‌లో సబ్-ఇన్‌స్పెక్టర్‌గా ఎంపికైన మామిళ్ల శ్రీధర్‌రెడ్డి ఉమ్మడి నల్గొండ జిల్లాలో రాచకొండ కమిషనెరేట్ ప్రత్యేక నిఘా విభాగంలో పనిచేసారు. ప్రతిష్టాత్మకమైన ఐక్యరాజ్య సమితి శాంతి పరిరక్షణ దళానికి దేశం తరుపున ఎంపికై 2016-17లో హైతీ దేశంలో పోలిస్ ఆపరేషన్స్ ప్లానింగ్ అధికారిగా పనిచేసారు. సంచలనాత్మక హాజీపూర్ కేసులో ముగ్గురు మైనర్ బాలికల అత్యాచారం, హత్య చేసిన నిందితుడిని తన సాంకేతికత నైపుణ్యాన్నీ ఉపయోగించి స్వల్పకాలంలోనే అరెస్ట్ చేయడంలో అత్యంత కీలక పాత్ర పోషించారు. నర్సింహులగూడెం ఫ్యాక్షన్ హత్య కేసు, మరో మూడు హత్య అనేక దోపిడీ, దొంగతనాల కేసులను చేదించి దర్యాప్తును తనదైన శైలీలో కృషి, పట్టుదలతో అనేక కేసుల్లో నేరస్తులకు శిక్షలు పడేలా విధులను నిర్వహిస్తూ, అనేక సందర్భాల్లో ఉన్నతాధికారుల ప్రశంసలు పొందారు. 26 సుదీర్ఘ సర్వీసులో అనేక కీలక మైన శాంతి భద్రతల విషయాల్లో, సామాజిక విషయాల్లో పోలీస్ ప్రజా సంబంధాలను పటిష్ఠం చేయటంలో, అనేక తీవ్రవాద, దోపిడీ, హత్య మనుషుల అక్రమ రవాణా, అక్రమ ఆయుధాల కేసుల్లో తన ప్రతిభ పాటవాలను గుర్తించి, రాష్ట్ర ప్రభుత్వం పోలీసు ఉన్నతాధికారులు, గతంలో కూడా పోలీస్ సేవ పతాకాన్ని, తెలంగాణ రాష్ట్ర శౌర్య పతాకాన్ని, ఉత్తమ సేవ పతాకాన్ని, తెలంగాణ ముఖ్యమంత్రి సర్వోన్నత పతాకాన్ని ప్రతిష్టాత్మక ఇండియన్ పోలీస్ మెడల్ బహుకరించటం జరిగింది. 2015లో పంజాబ్‌లో జరిగిన అఖిల భారత స్థాయి డ్యూటీ మీట్ లో ఫోరెన్సిక్ సైన్స్ విభాగంలో రజత పతాకాన్ని సాధించారు. 2017 లో ఐక్య రాజ్య సమితి శాంతి పతాకాన్ని సాధించారు. మరో రెండొందలకు పైగా రివార్డులు అవార్డులు పొందారు. ఈ సందర్భంగా రాష్ట్ర డీజీపీ శ్రీ జితెందర్ ఐపీఎస్ శాంతి భద్రతల అదనపు డీజీపీ మహేష్ భగవత్, ఐపీఎస్ జోనల్ ఐజీపీ సత్యనారాయణ, ఐపీఎస్ జిల్లా యస్ పి సన్ ప్రీత్ సింగ్,అదనపు యస్ పి నాగేశ్వర్ రావు ఇతర అధికారులు అభినందించారు.

భవననిర్మాణాలకు ఇసుకను ఉచితంగా ఇవ్వాలి

- భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్



నవతెలంగాణ-హుజూర్‌నగర్ టౌన్

ఆంధ్రప్రదేశ్‌లో ఇస్తున్నట్లుగా తెలంగాణలోనూ ఇసుకను ఉచితంగా నిర్మాణాలకు ఇవ్వాలని సీఐటీయూ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం టౌన్ అధ్యక్షులు శీలం వేణు ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతి పత్రాన్ని అందజేసి మాట్లాడారు. పేద మధ్యతరగతి ప్రజలకు అందుబాటు ధరలో ఇసుక అందడం లేదని ప్రభుత్వం తీసుకొచ్చిన విధివిధానాలు సక్రమంగా అమలు కావడం లేదన్నారు. ఇసుక ధరలు భారీగా పెరగడంతో నిర్మాణాలు ఆగిపోయి భవన నిర్మాణ కార్మికులకు పనులు దొరకడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే ఏపీ ఇసుక విధానాన్ని తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయాలని భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఉప్పతల వెంకన్న, మండల ప్రధాన కార్యదర్శి షేక్ ముస్తఫా, కంచుపాటి రాంబాబు, ఉపతల రామకృష్ణ కూరాకుల వీర నాగేశ్వరరావు ఉప్పతల నరేష్, అంజయ్య, కలకొండ వీరస్వామి,షేక్ జాన్ సైదా, కడియం మల్లేశ్వరరావు, వెంకట నర్సు, రాములు, ఉపేందర్ గౌడ్, వెంకటేశ్వర్లు, శ్రీను ,ప్రభాకర్, పద్మ పాల్గొన్నారు.

కాళికాదేవి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-చిలుకూరు

కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ శుక్రవారం మండలంలోని జానకి నగర్ తండా గ్రామంలో శ్రీ కాళికాదేవి అమ్మవారి దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి కృపతో గ్రామంలో ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో పాడిపంటలతో ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు ఆయన తెలిపారు అమ్మవారి ఉత్సవాలకు ఎటువంటి అగైతాలకు ఘర్షణలకు తావు లేకుండా ప్రతి ఒక్కరూ మనస్ఫూర్తిగా అమ్మవారిని స్మరించుకుంటూ ఉండాలన్నారు ఈ కార్యక్రమంలో కాళికాదేవి అమ్మవారి దేవాలయ అధ్యక్షులు బట్టు వెంకటేశ్వర్లు మాజీ జెడ్పిటిసి బట్టు శివాజీ నాయక్ భవాని యూత్ వ్యవస్థాపక అధ్యక్షులు బానోతు బాలాజీ రత్నావత్ తిరుమల నాయక్ తాళ్లూరి శ్రీను మండల మాజీ కోఆప్షన్ నెంబర్ ఎస్కే మౌలానా ఆలయ పూజారి దేవ కృష్ణ పాల్గొన్నారు.

సంప్రదాయానికి ప్రతీక వనభోజనాలు

- కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ఎర్నేని వెంకటరత్నం బాబు



నవతెలంగాణ-కోదాడటౌన్

కార్తీకమాస వనభోజన మహోత్సవాలు సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకలని కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ఎర్నేని వెంకటరత్నం బాబు అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఆయన నివాసంలో వనభోజనాలకు సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేసిన అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ నెల 10న ద్వారకుంట ఇండస్ట్రియల్ ఏరియా వద్ద తమ మామిడి తోటలో కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం వనభోజన మహోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భారీ స్థాయిలో జరిగే ఈ వనమహోత్సవానికి నియోజకవర్గ వ్యాప్తంగా కమ్మ సామాజిక వర్గం సోదరులు హాజరుకావాలని కోరారు. ఈ సమావేశంలో నియోజకవర్గ యూత్ అధ్యక్షులు పోటు కోటేశ్వరరావు ,చుండూరు వెంకటేశ్వరరావు, నలజాల శ్రీనివాసరావు, కర్రీ సుబ్బారావు, రావెళ్ల కృష్ణారావు, సాతులూరి హనుమంతరావు, వేమూరి విద్యాసాగర్, చావ హరినాథ్, భాగం కోటయ్య, లైటింగ్ ప్రసాద్, గద్దె వెంకటయ్య, చుండూరు ప్రసాద్, పొందూరి రమేష్, గోర్తి దినేష్, ముత్తవరపు రామారావు, ముత్తవరపు కోటేశ్వరరావు ,నల్లపునేని కృష్ణారావు, దండా వీరభద్రం, సాదనేని అప్పారావు, ఒక్క వంతుల శ్రీనివాసరావు, గద్దె రఘు, మల్లెల పుల్లయ్య ,తాళ్లూరి శేషగిరిరావు, చుండూరి విద్యాసాగర్ పాల్గొన్నారు.

ఏఐటీయూసీ జెండా.. శ్రమజీవులకు అండ

- ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మేకల శ్రీనివాసరావు



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

శ్రమజీవులకు అండ ఏఐటీయూసీ జెండా అని భారతదేశంలో మొట్టమొదటి కార్మిక సంఘం ఏఐటీయూసీ అని జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ ధర్మభిక్షం భవనం నందు ఏఐటియుసి 105 ఆవిర్భవ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మేకల శ్రీనివాసరావు జెండా ఆవిష్కరణ చేసిన అనంతరం మాట్లాడారు. 1947 నుండి దేశవ్యాప్తంగా అనేక ఉద్యమాలు చేపట్టి ఫలితంగా కార్మికులకు రక్షణకు సామాజిక భద్రత కోసం అనేక చట్టాలను సాధించడంలో ఏఐటీయూసీ ముఖ్యపాత్ర పోషించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి సీనియర్ నాయకులు బొమ్మగాని శ్రీనివాస్, ప్రాంతీయ కార్యదర్శి నిమ్మల ప్రభాకర్, సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ నాయకులు చామల అశోక్ కుమార్, గాలి కృష్ణ, మహిళా సంఘం నాయకులు దంతాల పద్మ రేఖ, టైలరింగ్ యూనియన్ అధ్యక్షులు దీకొండ శ్రీనివాస్ రమేష్, హెచ్పిసిఎల్ ఆయిల్ ట్యాంకర్స్ బాబా, ఏఐవైఎఫ్ అధ్యక్షులు బూర సైదులు, రిక్షా యూనియన్ అధ్యక్షులు పెండ్రా కృష్ణ, వాడపల్లి వెంకన్న, ఎల్ఐసి వెంకటరెడ్డి, నవీన్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వానికి కార్మికులు తగిన బుద్ధి చెప్పాలి

కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ మోడీకి తగిన బుద్ధి చెప్పాలని మేకల శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం ఇమాంపేట దగ్గర హెచ్పిసిఎల్ ఆయిల్ ట్యాంకర్, డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఏఐటీయూసీ 105వ ఆవిర్భావ వేడుకలకు ఘనంగా నిర్వహించారు. అనంతరం పతాక ఆవిష్కరణ చేసి ఆయన మాట్లాడారు. ఈనెల 26న దేశవ్యాప్తంగా సార్వత్రిక నిరసనకు కార్మిక, రైతు సంఘాలు ఐక్య కార్యాచరణ పిలుపునిచ్చిందని ఈ నేపథ్యంలో యావత్ కార్మిక వర్గం, ఉద్యోగులు "బిజెపి హటావో... దేష్కో బచావో" ఉద్యమానికి సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ప్రాంతీయ అధ్యక్షులు దంతాల రాంబాబు, ప్రాంతీయ సలహాదారులు చామల అశోక్ కుమార్, హెచ్పీసీఎల్ సంఘం అధ్యక్షులు బాబా, ఏ ఐ వై ఎఫ్ పట్టణ కార్యదర్శి శ్రీకాంత్, హెచ్పీసీఎల్ కార్మిక సంఘా నాయకులు పాల్గొన్నారు.

కుటుంబ సర్వేకు సమాయత్తం

నవతెలంగాణ-మునగాల

ఈ నెల 6నుంచి ప్రారంభమయ్యే సమగ్ర కుటుంబ సర్వే కోసం రెవెన్యూ అధికారులు సమాయత్తం అవుతున్నారు. ఇప్పటికే సర్వేకు సంబందిన మెటీరియల్‌ను తహసీల్దార్ కార్యాలయానికి చేరింది. 2011 జనాభా లెక్కల ప్రకారం మండలంలోని 22 గ్రామపంచాయతీల పరిధిలో 13,025 ఆవాసాలు వున్నాయి. సమగ్ర కుటుంబ సర్వేకు అన్ని గ్రామాల్లో బ్లాక్‌ల వారిగా విభజించారు. ఒక్కొక్క ఎన్యూమరేటర్ 150ఇళ్లను సర్వే చేసే విధంగా అధికారులు చర్యలు చేపట్టారు. మొత్తంగా మండలంలో 96మంది ఎన్యూమరేటర్లను నియమించారు. సర్వేను పర్యవేక్షించేందుకు మరో 9మంది సూపర్ వైజర్లను కూడా ఏర్పాటు చేశారు. 54 ప్రశ్నలతో కూడిన 7 పేజీల ఫారంలో కుటుంబానికి సంబంధించిన పూర్తి వివరాలను సేకరిస్తారు. యిందులో సామాజిక ఆర్థిక, విద్య, రాజకీయ, కులం, అప్పు ఆదాయం ధరణి పాస్ బుక్ పాస్ బుక్ నెంబర్ భూముల వివరాలు వారసత్వమా, కొన్నదా, ఆధార్ నెంబర్ కుటుంబ సభ్యుల వివరాలతో పాటు వ్యక్తి గత వివరాలు ఆస్తులు, చదువు, వృత్తి వంటి ఇంకా అనేక రకాల వివరాలను సమగ్రంగా సర్వే చేసి ఫారంలో పొందు పరిచే అవకాశం వుంది. ఈ మేరకు మండలంలోని వివిధ గ్రామా ల్లో శుక్ర వారం ఎన్యూమరేటర్లు తమ బ్లాక్ ల పరిధిలోని ఇండ్లను పరిశీలించి ముందస్తుగా డోర్లకు స్టిక్కర్లు అంటించారు. ఈ సర్వేకు ప్రభుత్వ ఉపాధ్యాయులతో పాటు అంగన్వాడి విబికెలు ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయితీ కార్యదర్శులను నియమించినట్లు మండల తహసీల్దారు వలిగొండ ఆంజనేయులు నవతెలంగాణకు ఒక ప్రకటనలో తెలిపారు. సర్వే నిర్వహించే ఎన్యూమరేటర్లకు ఫామ్‌లు, స్టికర్లు ఇతర సామాగ్రిని అందించే విధంగా చర్యలు చేపట్టిన ట్లు తెలిపారు. సమగ్ర కుటుంబ సర్వేకు మండల ప్రజలు సహక రించాలని ఆయన కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
శనివారం | నవంబర్ 02, 2024 | www.navatelangana.com

కులగణన సర్వేను తనిఖీ చేసిన డీపీఓ

నవతెలంగాణ-రాజపేట

రాజాపేట మండలం కాల్వపల్లి, పారుపల్లి బూరుగుపల్లి, కుర్రారం, బొందుగుల, జాల, సింగారం తదితర గ్రామాలలో కొనసాగుతున్న కులగణన సర్వేను శుక్రవారం డీపీఓ, రాజపేట మండల ప్రత్యేక అధికారిణి సునంధ ఆకస్మికంగా సందర్శించారు. సర్వే చేస్తున్న వారికి తగు సూచనలు, సలహాలు చేశారు.వారి అనుమానాలను నివృత్తి చేశారు.ఎంపీఓ కిషన్, రాజపేట మండల యువజన విభాగం కాంగ్రెస్ అధ్యక్షులు ఇంజన్ నరేష్, గ్రామపంచాయతీ ఉద్యోగులు, సిబ్బంది, అంగన్వాడీ టీచర్ తదితరులు వెంట ఉన్నారు.



స్వర్ణగిరి దేవాలయాన్ని సందర్శించిన మంత్రి శ్రీధర్‌బాబు

నవతెలంగాణ-భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఉన్న స్వర్ణగిరి దేవాలయాన్ని ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు శుక్రవారం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా దేవాలయ నిర్వాహకులు శాలువా,పుష్పగుచ్ఛంతో ఆయనకు స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తంగళ్ళపల్లి రవికుమార్, దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

- 17 మందికి షోకాజ్ నోటీసులు జారీ
- విధుల్లో అలసత్వం వహిస్తే, కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక
- అలర్టయిన జిల్లా యంత్రాంగం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

కలెక్టర్ హనుమంతరావు ఈనెల 28న యాదాద్రి భువనగిరి జిల్లాకు వచ్చారు.అదేరోజు సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు.పరిపాలనపై తన మార్కును చూపించారు. పరిపాలన అంటే ఏందో తెలియని యాదాద్రి భువనగిరి జిల్లా అధికారులకు ఒకేరోజు 17 మందికి షోకాజ్ నోటీసులు జారీ చేసి, అధికారుల అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని, కఠిన చర్యలు తప్పవని జిల్లా యంత్రాంగాన్ని పరోక్షంగా హెచ్చరికలు జారీ చేశారు.శుక్రవారం ఆయన జిల్లాలోని ఆలేరు మోత్కూరు, గుండాల, అడ్డగూడూరు మండలాలలో పర్యటించి, ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఆలేరులో సామాజిక సర్వే కార్యక్రమాన్ని పరిశీలించి విధులకు హాజరుకాని మండల స్పెషల్ ఆఫీసర్ గోపాల్‌కు షోకాజు నోటీసు జారీ చేశారు.సమయపాలన పాటించిన అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.ఆలేరులో ప్రాథమిక వైద్య ఆరోగ్యకేంద్రాన్ని తనిఖీ చేశారు.సమయపాలన పాటించిన సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, రిజిస్టర్‌ను పరిశీలించారు. విధులకు హాజరుకాని సూపరింటెండెంట్ డాక్టర్ స్వప్న రాథోడ్, మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ శ్రీధర్, డాక్టర్ రజిని, డాక్టర్ స్వప్నలకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. విధులలో నిర్లక్ష్యం వస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గుండాల మండలంలోని ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను కలెక్టర్ తనిఖీ చేశారు.విధులకు హాజరుకాని వైద్యులకు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పి.వెంకటేశం, ఎంపీహెచ్ఎస్ కరుణ, పీహెచ్ఎస్ వనజలకు షోకాజు నోటీసులు జారీ చేశారు. గుండాల మండలంలో కుండాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించే ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని సందర్శించి, సరైన సౌకర్యాలు కల్పించని ముఖ్య కార్యనిర్వహణ అధికారి నాగయ్య, వ్యవసాయ విస్తరణ అధికారి క్రాంతికుమార్‌లకు నోటీసులు జారీ చేశారు.మోత్కూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని సమగ్ర కుటుంబసర్వేకు హాజరుకాని టీచర్లకు సోకాజ్ నోటీసులు జారీ చేశారు.జారీ చేసిన వాటిలో యాదగిరిగుట్ట అంగన్వాడీ కేంద్రం 1- శోభారాణి, యాదగిరిగుట్ట - 2 అంగన్వాడీ కేంద్రం అనురాధ, కొత్త గుండ్లపల్లి కేంద్రం 1 బండ మీన, కొత్త గుండ్లపల్లి-2 అంగన్వాడీ కేంద్రం రమణ, పాతగుండపల్లి అంగన్వాడీ కేంద్రం-2 ఎండి అత్తరు సుల్తాన్, ప్రశాంత్ నగర్ అంగన్వాడీ కేంద్రం సుజాత, యాదగిరిపిల్లి అంగన్వాడీ కేంద్రం -1 వి.రమాదేవిలకు షోకస్ నోటీసులు జారీ చేశారు.



అలర్ట్ అయినా జిల్లా యంత్రాంగం....

ప్రభుత్వానికి సంబంధించిన పరిపాలన అంశాలలో ఏమాత్రం అలసత్వం వహించిన ఉపేక్షించేది లేదని కలెక్టర్ ఒకేరోజు 17 మందికి షోకాజు నోటీసులు అందజేయాలని అధికారులను ఆదేశించడంతో అధికారులందరూ అలర్ట్ అయ్యారు.సాయంత్రం ఐదు గంటల 30 నిమిషాల సమయానికి జిల్లా అధికారులందరూ కలెక్టర్‌ను కలిసి ఆయా శాఖలకు సంబంధించిన పురోగతిని వివరించారు.

విద్యుద్ఘాతంతో పాడి ఆవు మృతి

నవతెలంగాణ-రాజపేట

రాజాపేట మండలం బేగంపేట గ్రామంలో ఉప్పుప కిరణ్ వ్యవసాయ బావి వద్ద గురువారం విద్యుత్‌వైర్‌కు తగిలి పాడి ఆవు మృతిచెందింది. ఆవు విలువ సుమారు రూ.80వేలు ఉంటుందని బాధిత రైతు చెప్పారు. ప్రభుత్వం తనను ఆర్థికంగా ఆదుకోవాలని బాధితుడు కోరుతున్నాడు.

లండన్ పర్యటన ముగించుకొని వచ్చిన బీర్లకు ఘనస్వాగతం

నవతెలంగాణ-రాజపేట

లండన్ పర్యటన ముగించుకొని ఇండియాకు వచ్చిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు గురువారం శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో కాంగ్రెస్ మండల నాయకులు ఘనంగా స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగెపెంటయ్య, యూత్ కాంగ్రెస్ మండలఅధ్యక్షుడు ఇంజ నరేష్,భానుప్రకాష్‌గౌడ్, రాంరెడ్డి, బల్లమహేష్, గోలిఉదయ్‌కిరణ్ పాల్గొన్నారు.

కొనుగోలుకు నోచని ధాన్యం

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం కొనుగోలుకు నోచుకోలేని పరిస్థితిలో ఉందని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ సభ్యులు కోట రామచంద్రారెడ్డి ,మంచాల మధు అన్నారు.శుక్రవారం వంకమామిడి అయా గ్రామాల ధాన్యం కొనుగోలుకేంద్రాలను సందర్శించి మాట్లాడారు.వరి ధాన్యాన్ని మార్కెట్ యార్డులోకి తీసుకొచ్చి 30 రోజులు గడిచి ధాన్యాన్ని ఇంతవరకు కొనుగోలు చేయడం లేదని విమర్శించారు.ధాన్యాన్ని కొనుగోలు చేయకపోవడం వల్ల వర్షాల కారణంగా ధాన్యం మొత్తం తడిసి ముద్దైంది.కొనుగోలు కోసం ఎదురుచూస్తున్నారు కానీ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేయకపోవడం వల్ల వర్షాలతో మార్కెట్ యార్డులలో ఉన్న ధాన్యం



మొత్తం తడిసిందని తెలిపారు.మార్కెట్‌లో పోసిన ధాన్యాన్ని ఆరబెట్టడం కోసం శుద్ధి చేయడం కోసం రైతులు రూ.వేలకు వేలు ఖర్చుపెట్టి ధాన్యాన్ని ఆరబెట్టారని, ఆరబెట్టిన ధాన్యం మొత్తం వర్షాలు రావడంతో మళ్ళీ తడిసి ముద్దైందన్నారు. దానిని తిరిగి ఆరబెట్టడం కోసం మళ్ళీ తడిసిధాన్యాన్ని అరబెట్టడం కోసం వేల రూపాయిలు ఖర్చు వెంటనే ప్రభుత్వం స్పందించి మార్కెట్‌యార్డులో ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని డిమాండ్ చేశారు.రెండ్రోజుల్లో మార్కెట్ యార్డుల్లో ఉన్న ధాన్యాన్ని కొనుగోలును వేగవంతం చేయకుంటే ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.వీరితో పాటు పద్మ రెడ్డి,రైతులు పాల్గొన్నారు.

ఉదయ్‌కుమార్‌కు నివాళులర్పించిన ప్రభుత్వవిప్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం శారాజీపేట గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్త దూడల ఉదయ్‌కుమార్ గురువారం విద్యుద్ఘాతమై మృతిచెందగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అంతిమ యాత్రలో పాల్గొని నివాళులర్పించారు.కుటుంబసభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



4న బీసీ కమిషన్ ఉమ్మడి నల్గొండ జిల్లాకు రాక

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

నవంబర్ 4 న బీసీ కమిషన్ వారు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పర్యటించనుంది.ఆ రోజు ఉదయం 10:00 గంటల నుండి 04:00 గంటల వరకు ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించనున్నట్టు కలెక్టర్ హనుమంతురావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.బీసీ సంఘాలు, వివిధ కులాలవారు, ఇతరులు సమావేశానికి హాజరైన తమతమ ఫిర్యాదులను రాతపూర్వకంగా సమర్పించాలని పేర్కొన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజల ఫిర్యాదులను మధ్యాహ్నం 02:30 గంటల నుండి 04:00 గంటల వరకు స్వీకరిస్తారని పేర్కొన్నారు.ఆ రోజు ఫిర్యాదు ఇవ్వని వారు తేది 12.11.2024 బీసీ కమిషన్ కార్యాలయం ఖైరతాబాద్ హైదరాబాద్‌లో ఇవ్వొచ్చని పేర్కొన్నారు.

జిల్లాలో అకాల వర్షం

నవతెలంగాణ-భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లాలో శుక్రవారం పలుచోట్ల వర్షం కురిసింది.ధాన్యం కొనుగోలు మందగించడంతో ధాన్యం కొనుగోలుకేంద్రాల వద్ద ధాన్యం తడిసింది.సుమారు రెండు గంటలకు పైగా వర్షం కురిసింది. జిల్లాకేంద్రంతో పాటు మండలలో విద్యుత్‌కు అంతరాయం కలిగింది.



ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలి

నవతెలంగాణ-ఆత్మకూరుఎం

ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలుకేంద్రాల్లో కొనుగోలును వేగవంతం చేయాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు.శుక్రవారం మండలకేంద్రంలోని సబ్ మార్కెట్ యార్డ్‌లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరిధాన్యం కొనుగోలుకేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు.వరుస క్రమంలో రైతుల వరిధాన్యాన్ని కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణారెడ్డి,మండల ప్రత్యేక అధికారి రాజారామ్,ఎంపీడీఓ రాములు, డిప్యూటీ తహసీల్దార్ సపీయొద్దిన్,ఆర్ఐ మల్లికార్జున్‌రావు,ఏపీఎం ఫకీరయ్య సీసీలుభాస్కర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ దవాఖానను తనిఖీ చేసిన కలెక్టర్

నవతెలంగాణ-అడ్డగూడూర్

మండలకేంద్రంలోని ప్రభుత్వ దవాఖాన(ప్రాథమిక ఆరోగ్యకేంద్రం)ను శుక్రవారం కలెక్టర్ హనుమంతరావు అడ్డగూడూరు మండల సందర్శనలో భాగంగా ప్రభుత్వ ధవాఖానను ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా అన్ని వార్డులు కలియదిరిగి దవాఖాన పనితీరును డాక్టర్ ప్రవీణ్‌కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వం నుండి అందుతున్న మందులను గురించి ఆరా తీశారు.జిల్లాలోనే అన్ని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల కంటే పరిశుభ్రంగా ఉందని అభినందించారు. హాస్పిటల్‌కు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే తనకు తెలియజేయాలని తెలిపారు.మండలంలోని ప్రజ లకు నిత్యం అందు బాటులో ఉంటూ మెరుగైన సేవలం దించాలని సూచిం చారు. హాస్పిటల్ పరి సరాలు, పెండింగ్‌లో ఉన్న నిర్మాణాలు, అభివృద్ధిపనులు త్వరగా పూర్తిచేయాలని ఎంపీడీవో శంకరయ్యను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కృష్ణారెడ్డి, అడ్డగూడూర్ మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్‌కృష్ణ, ఎంపీఓ ప్రేమలత, డిప్యూటీ తహసీల్దార్ సత్యం, ఆర్ఐ ఉపేందర్, హాస్పిటల్ సిబ్బంది సరోజన, స్టాఫ్‌నర్స్ నాగమణి, ఫార్మాసిస్టు పవన్‌రాజ్, మరియరాణి తదితరులు పాల్గొన్నారు.



కుటుంబ సర్వే వివరాలను సమగ్రంగా నమోదు చేయాలి

- కలెక్టర్ హనుమంతరావు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలను సమగ్రంగా నమోదు చేయాలని, ధరణి లో దరఖాస్తులను పెండింగ్‌లో లేకుండా చూడాలని కలెక్టర్ హనుమంతురావు సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం గుండాల, ఆలేరు, అడ్డగూడూర్ తహసీల్దార్ కార్యాలయాలు, ఆలేరు మున్సిపాలిటీ కార్యాలయాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు.ఆలేరు తహసీల్దార్ కార్యాలయంలో ఆర్డీఓ, తహసీల్దార్‌తో రివ్యూ నిర్వహించారు. కార్యాలయంలో సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్‌ను పరిశీలించారు. సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు.ధరణిపై తహసీల్దార్‌తో సమావేశం నిర్వహించారు.ధరణి దరఖాస్తులను పెండింగ్‌లో లేకుండా చూడాలన్నారు. సామాజిక ఆర్థిక సర్వే వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమయపాలన పాటించని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే జరుగుతున్న తీరును కలెక్టర్ పరిశీలించారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ సర్వే నమోదువివరాల సేకరణకై ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను క్షేత్ర స్థాయిలో పర్యటించి పకడ్బందీగా నిర్వహించా లన్నారు.సేకరించిన వివరాలను గోప్యంగా ఉండేలా జాగ్రతలు తీసుకోవాలన్నారు. సర్వేకు సంబంధించిన ప్రగతిని రోజు వారీగా సంబంధిత అధికారులు పరిశీలించాలన్నారు.రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి దోహద పడాలన్న ఆశయంతో ప్రభుత్వం ఈ సర్వేను చేపడుతుందన్నారు.సర్వే కోసం ఎన్యుమరేటర్లు వచ్చే సమయానికి ప్రజలు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ధరణి పాస్‌బుక్‌లను వారి దగ్గర ఉంచుకునేలా విస్తృత ప్రచారం చేయాలని సూచించారు.సర్వే పారదర్శకంగా ఉండాలని, ఎలాంటి తప్పులు లేకుండా సర్వే పక్కాగా చేయాలని, ఏ ఒక్క విషయం తప్పి పోకుండా అన్ని వివరాలు సేకరించాలని తెలిపారు.వివరాల సేకరణ అనంతరం డేటా ఎంట్రీ సైతం పక్కాగా నిర్వహించాలని, అన్ని వివరాలను ఒక్కటికి రెండుసార్లు సరి చూసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి, మున్సిపల్ కమిషనర్ లక్ష్మీతహసీల్దార్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





10, 11వ తేదీల్లో డీవైఎఫ్ఐ జిల్లా మహాసభలు

- జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేశ్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

డీవైఎఫ్ఐ జిల్లా ద్వితీయ మహాసభలు నవంబర్ 10, 11వ తేదీలలో వలిగొండ పట్టణకేంద్రంలోని శివశక్తి ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించనున్నట్టు ఆ సంఘం జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేశ్, జిల్లా ఉపాధ్యక్షులు దయ్యాల మల్లేష్ తెలిపారు.గురువారం అనాజిపురం గ్రామంలో మహాసభల కరపత్రాన్ని వారు విడుదల చేసి మాట్లాడారు.వలిగొండ మండలకేంద్రంలో డీవైఎఫ్ఐ జిల్లా ద్వితీయ మహాసభలు రెండు రోజులపాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం యువతకు అనేక హామీలు ఇచ్చి ఇచ్చిన మాట మీద నిలబడలేక నిరుద్యోగ యువతను మోసం చేయడం మొదటి పనిగా పెట్టుకుందని విమర్శించారు. మేక్ ఇన్ ఇండియా మేడ్ ఇన్ ఇండియా పేరుతో యువత ఉపాధి కల్పిస్తామని చెప్పి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు అనే మాట ఊసే లేదన్నారు. నేటి కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ అవలంబించిన విధానాలను అవలంబిస్తే బీఆర్ఎస్‌కు పట్టిన గతే పడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు, అబ్దుల్లాపురం మాజీ మండల కార్యదర్శి ఏదూనూరి వెంకటేశ్, గంగదారి వెంకటేష్, ఎండి.రఫీక్, మైలారం శివ, బొల్లెపల్లి ప్రవీణ్, గంగదారి గణేష్, భానుప్రకాష్, బొల్లెపల్లి ప్రణయ్, చందు, సిద్దు, కరీం పాల్గొన్నారు.

భువనగిరిలో ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని ప్రారంభించాలి



నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలో ఐకేపీ, పీఏసీఎస్ కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శి పల్లెర్లఅంజయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆ పార్టీ ఆధ్వర్యంలో బస్వాపురంలోని ధాన్యం మార్కెట్‌ను పరిశీలించి మాట్లాడారు.రైతులు తమ పంటపొలాలను కోసుకుని 20-25 రోజుల నుండి మార్కెట్‌కు ధాన్యాన్ని తీసుకొస్తుంటే కొనే దిక్కు లేకుండా పోయిందన్నారు.అకాలవర్షానికి కళ్ళంలోని ధాన్యం తడిసిపోతుంటే రైతులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.ధాన్యం కొనుగోలు చేసే విషయంలో ప్రభుత్వం, అధికారులు పత్రికా ప్రకటనలకే పరిమితమయ్యారన్నారు.వెంటనే భువనగిరి మండలంలో ఐకేపీ,పీఏసీఎస్ కొనుగోలుకేంద్రాన్ని ప్రారంభించి తడిసిన ధాన్యాన్ని సైతం షరతుల్లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.సన్న ధాన్యంతో పాటు దొడ్డుధాన్యానికి కూడా రూ.500 బోనస్ ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండలకార్యదర్శి వర్గ సభ్యులు అన్నంపట్ల కృష్ణ, మండల కమిటీసభ్యులు మద్దేపురం బాలనర్సింహ, శాఖ కార్యదర్శి మచ్చ భాస్కర్, నాయకులు నరాల చంద్రయ్య, రాసాల దేవేందర్, మచ్చ జహంగీర్, రైతులు ఉడుతబాలయ్య, ఉడుతచంద్రయ్య, నోములశ్రీశైలం, నోములభాగ్యమ్మ, ఉడుత జయమ్మ, కోయగూర ఆంజనేయులు, ఉడుత కర్నాకర్, ముద్దసాని భాగ్యమ్మ పాల్గొన్నారు.





అకాల వర్షం.. తడిసిన ధాన్యం

నవతెలంగాణ-బొమ్మలరామారం

అకాల వర్షాలతో ధాన్యం రైతులు ఆగమవుతున్నారు.మండలంలో శుక్రవారం కురిసిన అకాల వర్షానికి కొనుగోలుకేంద్రాల్లో ఆరబోసిన వడ్ల ధాన్యం తడిసి ముద్దైంది.ఆరుగాలం కష్టాన్ని కాపాడుకోవడానికి రైతులు అష్టకష్టాలు పడ్డారు.మండలకేంద్రంతో పాటు, మేడిపల్లి, నాగినేనిపల్లి, మైలారం,మర్యాల, చౌదర్‌పల్లి తదితర గ్రామాలలో రైతులు ఆరబోసిన ధాన్యం వర్షానికి కొట్టుకుపోయింది.కళ్లెదుటే ధాన్యం వర్షపు నీటిలో కొట్టుకపోవడంతో రైతులు చేసేదేమిలేక లబోదిబోమన్నారు.కొంతమంది రైతులు ముందస్తుగా అప్రమత్తమై టార్పాలిన్ కవర్లను ధాన్యంపై కప్పి కాపాడుకోగా మరికొంతమంది రైతులు సమయానికి ధాన్యంరాశుల వద్దకు చేరుకోకపోవడంతో వరి ధాన్యం తడిసిముద్దైంది.తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలుచేసి ఆదుకోవాలని పలువురు రైతులు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

అంగరంగ వైభవంగా దీపావళి పర్వదిన వేడుకలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలంలోని పలు గ్రామాలు పట్టణంలో దీపావళి పర్వదిన వేడుకలు అంగరంగ వైభవంగా ప్రజలు నిర్వహించారు. దీపావళి పండగ సందర్భంగా ఉదయం నుండి ఇళ్లలో పూజలకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వారం రోజుల ముందు నుండి గౌరీదేవి కేదారేశ్వర వ్రతం, లక్ష్మీపూజ కొరకు ఏర్పాటు చేసుకున్నారు.గృహ సముదాయాలను అందంగా రంగులతో ముస్తాబు చేసుకున్నారు.అరక్షకులచే సాయంత్రం కేదారేశ్వర గౌరీ దేవి వ్రతం నోము, లక్ష్మీ పూజ నిర్వహించారు. పెయింట్స్, కిరాణం, కూరగాయల షాపుల లో జనం సందోహంతో రద్దీగా మారాయి. టపాసుల రేట్లు అధికంగా ఉండడంతో పాటు,ఈ ఏడు, రిటెయిల్ అమ్మకం దారుల షాప్ లలో ఎస్ఓటి పోలీసులు దాడులు చేయడంతో అమ్మకలకు సుముఖత చూపలేదని రిటైల్ షాపుల దుకాణ యజమానులు తెలిపారు. యువకులు, చిన్నారులు బాణాసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు దీపావళి పండుగ శుభాకాంక్షలు కొరకు ఒకరు తెలియజేసుకున్నారు. మహిళలు మంగళహారతులు పట్టి లక్ష్మీదేవికి స్వాగతం పలికారు.

పూర్ణగిరిలో స్వాతి నక్షత్రం సందర్భంగా ప్రత్యేక పూజలు

- అన్నదాన కార్యక్రమాలు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని నమాతుపల్లి గ్రామంలో గల స్వయంభు శ్రీ పూర్ణగిరి సుదర్శన లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో స్వాతి నక్షత్రం దీపావళి పండుగ సందర్భంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఉపాసనకులు బత్తిని రాములుగౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం వేకువ జామున 5 గంటలకు స్వాతి నక్షత్రం సందర్భంగా వందల మంది భక్తులతో గిరి ప్రదక్షణ కార్యక్రమం నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు, అలంకరణ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి పవన్ కుమార్ శర్మ, పూజారి వెంకటేష్, కంబాలపల్లి ఆంజనేయులు, తిరుమలేష్, శేఖర్, కుమార్, శ్రీను, పాక జహంగీర్, నల్ల మా సు దానయ్య, దయానంద్, వెంకటేష్ గౌడ్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రిని తనిఖీ చేసిన కలెక్టర్

- సమయపాలన పాటించని సిబ్బందిపై ఆగ్రహం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు ప్రభుత్వాస్పత్రిని కలెక్టర్ హనుమంతరావు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సమయపాలన పాటించని వైద్యులపై, వైద్య సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.సిబ్బంది వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వైద్యం అందుతున్న తీరు గురించి పేషంట్స్‌ను వివరాలు అడిగి తెలుసుకుని, అటెండన్స్ రిజిస్టర్‌ను పరిశీలించారు. సూపరిం టెండెంట్ డాక్టర్ స్వప్న రాథోడ్‌తో పాటు ఇద్దరు డ్యూటీ డాక్టర్స్‌కు షోకాస్ నోటీస్ జారీ చేసినట్లు తెలుస్తోంది. ఆలేరు మండలం స్పెషల్ ఆఫీసర్ గోపాల్ విధుల పట్ల నిర్లక్ష్యం వహించినందుకు షోకాజ్ నోటీస్ జారీ చేశారు.విధులలో అలసత్వం నిర్లక్ష్యం వహిస్తే కఠినచర్యలు తప్పని హెచ్చరించారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులు, సిబ్బంది అప్రమత్తమవుతున్నారు.





మండల స్పెషల్ ఆఫీసర్‌కు షోకాజు నోటీస్ జారీ చేసిన కలెక్టర్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఎం.హనుమంతరావు ఆలేరు తహసీల్దార్ కార్యాలయాన్ని శుక్రవారం సందర్శించారు. రికార్డులు తనిఖీ చేశారు. సామాజిక సర్వే కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న సందర్భంగా, ఆలేరు మండల స్పెషల్ ఆఫీసర్ విధులకు హాజరు కాకపోవడంపై షోకాజు నోటీసు జారీ చేశారు.సమయపాలన పాటించని అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటి సామాజిక సర్వే కార్యక్రమానికి స్పెషల్ ఆఫీసర్లు, అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని, సర్వే కార్యక్రమాన్ని పటిష్ఠంగా నిర్వహించాలని ఆదేశించారు.



ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు ఘనస్వాగతం

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

లండన్ పర్యటన ముగించుకొని హైదరాబాద్‌కు చేరుకున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకోగా ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ అయినాల చైతన్య మహేందర్‌రెడ్డి, ఆలేరు మండలానికి చెందిన మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ సభ్యులు పెద్దఎత్తున తరలి వెళ్లి ఘనంగా స్వాగతం పలికారు.అక్టోబర్ 21 సోమవారం సాయంత్రం లండన్ బయలుదేరి అక్కడ పలు ప్రాంతాలను ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సందర్శించారు.లండన్ పార్లమెంట్, థేమ్స్ నదిని, భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ నివాసమున్న గృహాన్ని సందర్శించారు.వ్యక్తి గత పర్యటన ముగించుకుని కుటుంబసభ్యులతో అక్టోబర్ 31గురువారం సాయంత్రం హైదరాబాద్‌కు చేరుకున్నారు.ఈ సందర్భంగా బీర్ల ఐలయ్యకు కాంగ్రెస్ క్యాడర్,అభిమానులు ఘనస్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు కానుగు బాలరాజుగౌడ్, మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, మండల నాయకులు దుంబాల వెంకటరెడ్డి, ఉమ్మడి నల్లగొండ జిల్లా మదర్‌డెయిరీ డైరెక్టర్, మాజీ సర్పంచ్ పుప్పాల నర్సింహులు, మదర్ డెయిరీ డైరెక్టర్ కల్లేపల్లి శ్రీశైలం, కౌన్సిలర్ ముక్కెర్ల మల్లేష్ యాదవ్, మండల ఓబీసీ మోర్చా చైర్మెన్ శిఖ అరవింద్‌గౌడ్, పన్నీరు భరత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
శనివారం | నవంబర్ 02 , 2024 | www.navatelangana.com

అడ్వకేట్ నర్సింహారెడ్డి కుటుంబానికి మంత్రి పరామర్శ



నవతెలంగాణ- కేతెపల్లి

మండలంలోని ఇప్పలగూడెం గ్రామానికి చెందిన అడ్వకేట్ బొబ్బలి నర్సింహారెడ్డి , సరోజని దంపతులు ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించారు. శుక్రవారం వారి మృతదేహాలపై రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ డీసీఎంఎస్ చైర్మెన్ బోళ్ల వెంకటరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు కంపసాటి శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎంపీపీలు పెరుమాల శేఖర్, గుత్తా మంజుల , నాయకులు గుత్తా మధవరెడ్డి ,బొజ్జసుందర్ ఉన్నారు.

రాచకొండ వీరయ్య మృతికి సంతాపం



నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని నోముల గ్రామానికి చెందిన రాచకొండ వీరయ్య అనారోగ్యంతో మృతి చెందారు. నోముల గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడు గుండ గోని జంగయ్య గౌడ్ ఆధ్వర్యంలో గురువారం మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట ఆ సంఘం ఉపాధ్యక్షుడు కొప్పుల వెంకటేశ్వర్లు, కార్యదర్శి రాచకొండ హుస్సేన్, ప్రతినిధులు రాచకొండ పాపులు, యల్మకంటి జానయ్య, యర్కలి అంజయ్య బాదిని పిచ్చయ్య, గుండగోని శ్రీను, రాచకొండ పెద్దులు, యల్మకంటి అంతయ్య, ఖమ్మంపాటి నరసింహ ఉన్నారు.

ప్రతి ఎన్యుమరేటర్‌కూ సర్వే సామగ్రి అందజేయాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉపాధి, కుల సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేకి సంబంధించిన సామాగ్రి అంతటిని ప్రతి ఎన్యుమరేటర్ కు అందే విధంగా చూడాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేలో భాగంగా శుక్రవారం నుండి ఇండ్ల జాబితా తయారు అనంతరం సమగ్ర సర్వే ప్రారంభించనున్న దృష్ట్యా ,ఇందుకై రూపొందించిన ప్రత్యేక మెటీరియల్‌ను గురువారం ఆమె కలెక్టర్ కార్యాలయ సమావేశం మందిరంలో తనిఖీ చేశారు. సమగ్ర సర్వేకు సంబంధించిన ప్రశ్నావళిని, అవసరమైన ఫారాలు, స్టిక్కర్లు, ఇతర అన్ని రకాల సామగ్రి జిల్లాలోని ప్రతి ఎన్యుమరేటర్ కు చేరే విధంగా చర్యలు తీసుకోవాలని,



సామగ్రి పంపించిన తర్వాత నిర్ధారించుకోవాలని తహసిల్దారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, కలెక్టర్ కార్యాలయ ఏవో మోతిలాల్, తదితరులు పాల్గొన్నారు.

దేశ సమైక్యత, సమగ్రత, భద్రతకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలి

కలెక్టర్ ఇలా త్రిపాఠి

దేశ సమైక్యత, సమగ్రత, భద్రతలకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాల్సిన అవసరం ఉందని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. దేవ మొదటి హోం మంత్రి, మాజీ ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని గురువారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి ఆమె పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశాన్ని ఐక్యమత్యంగా ఉంచడంలో ఉక్కుమనిషిగా పేరుగాంచిన సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి మరువలేనిదని అన్నారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, కలెక్టర్ కార్యాలయ ఏఓ మోతిలాల్, విభాగాల ఆధిపతులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రెస్ క్లబ్ అంటే జర్నలిస్టుల ఔన్నత్యాన్ని కాపాడటమే

- వ్యత్యాసాలు లేకుండా ప్రతి జర్నలిస్టుకు అండగా ఉండాలి
- ఇండ్ల స్థలాలు ఇప్పించేందుకు ప్రయత్నం సీనియర్ జర్నలిస్టు లు గార్లపాటి కృష్ణారెడ్డి, చింతకింది గణేష్
- జర్నలిస్టుల ఐక్యతను కాపాడేలా కార్యక్రమాలు
- నూతన అధ్యక్ష కార్యదర్శులు ఎర్రెడ్ల చంద్రశేఖర్ రెడ్డి, వంగాల శ్రీనివాస్ రెడ్డి





నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్

ప్రెస్ క్లబ్ అంటే జర్నలిస్టుల ఔన్నత్యాన్ని కాపాడుతూ బాధిత ప్రజలకు అండగా నిలవాలని సీనియర్ జర్నలిస్టులు గార్లపాటి కృష్ణారెడ్డి, చింతకింది గణేష్ అభిప్రాయపడ్డారు. గురువారం నల్గొండ జిల్లా కేంద్రంలో జరిగిన ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశంలో వారు మాట్లాడారు. ప్రధాన మీడియా, చిన్న పేపర్లు, డెస్క్ జర్నలిస్టులు, ఫొటోగ్రాఫర్లు, వీడియో జర్నలిస్టులు అనే వ్యత్యాసం లేకుండా అందరికీ ప్రెస్ క్లబ్ అండగా నిలవాలనీ వారు సూచించారు. ప్రస్తుత మీడియా అకాడమీ చైర్మన్ జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నారని, ప్రభుత్వంతో సంప్రదిస్తున్నారని వారు తెలిపారు. అనంతరం నూతన ప్రెస్ క్లబ్ కమిటీని ఎన్నుకున్నారు. తమ పట్ల విశ్వాసం ఉంచి నల్గొండ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఎన్నుకున్నందుకు ఎర్రెడ్ల చంద్రశేఖర్ రెడ్డి, వంగాల శ్రీనివాస్ రెడ్డి సహచర జర్నలిస్టులకు ధన్యవాదాలు తెలిపారు. పని చేసే మీడియా సంస్థ తో సంబంధం లేకుండా జర్నలిస్టులందరికి సమన్యాయం అందిస్తామని, జిల్లా కేంద్రం లో పని చేస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇతర సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు. జిల్లా మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, తెలంగాణ మీడియా అకాడమీ సహకారంతో జర్నలిస్టులకు లబ్ధి చేకూర్చేందుకు తమ వంతుగా ప్రయత్నం చేస్తామని ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తెలిపారు. బాధితులకు అండగా నిలుస్తూ ప్రెస్ క్లబ్ ఔన్నత్యాన్ని కాపాడడంతోపాటు జర్నలిస్టుల ఐక్యత ను చాటే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తామని చంద్రశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

ప్రెస్ క్లబ్ నూతన కమిటీ...

గౌరవాధ్యక్షులు గా సీనియర్ జర్నలిస్ట్ గార్లపాటి కృష్ణారెడ్డి, గౌరవ సలహాదారులుగా పి. ప్రభాకర్ రెడ్డి, టియుడబ్ల్యూ జే(ఐజేయు) పుప్పాల మట్టయ్య (టిడబ్ల్యూజేఎఫ్), వెకెన్సీ (టీయూడబ్ల్యూజే143), చింతకింది గణేష్ (సాక్షి), డి. సత్యనారాయణ (సూర్య), రాతికింది అంజయ్య (మన తెలంగాణ), పసుపులేటి కిరణ్ (ఆంధ్రప్రభ), ఎం యాదగిరి (సూర్య), వెంకటేశ్వర్లు (న్యాయం కావాలి), విజయ్ (సత్య), సాదత్ అలీ (నవతెలంగాణ), మామిడి దుర్గాప్రసాద్ (సిటీ కేబుల్), సోమ చంద్రశేఖర్ (మన సాక్షి), జుబేర్ అహ్మద్ (సాహఫియే ఈ డెక్కన్), శేశరాజుపల్లి వీరస్వామి(వార్త),

కార్యవర్గం..

అధ్యక్షులు గా ఎర్రెడ్ల చంద్రశేఖర్ రెడ్డి (10 టీవీ),జనరల్ సెక్రటరీ వంగాల శ్రీనివాస్ రెడ్డి (సాక్షి), కోశాధికారి గుండాల యాదగిరి (నమస్తే తెలంగాణ), ఉపాధ్యక్షులుగా కట్టా సుధాకర్ (ఈనాడు), (ఎలక్ట్రానిక్ మీడియా), విజయ భాస్కర్ (ఎన్ టీవీ), జెల్లా యాదయ్య (ప్రజాపక్షం), ఉపాధ్యక్షులుగా (ఉర్దూ మీడియా) అశ్ఫక్ అహ్మద్ (ది ఇత్తేమాద్) ఉపాధ్యక్షులుగా (చిన్న పత్రికలు) ఏ. మధనాచారి (జనవార్త), ఉపాధక్షులుగా సయ్యద్, జాకిర్ అలీ (నమస్తే తెలంగాణ),సంయుక్త కార్యదర్శిగా వీడియో జర్నలిస్ట్ నత్తి ఉపేందర్ కుమార్(టీవీ 5), సంయుక్త కార్యదర్శిగా ఫోటో గ్రాఫర్ బజరంగ్ ప్రసాద్ (సాక్షి),సంయుక్త కార్యదర్శిగా మీసాల శ్రీనివాస్ (సాక్షి),సంయుక్త కార్యదర్శిగా (డెస్క్ జర్నలిస్ట్), కోమటిరెడ్డి రవీందర్ (నవతెలంగాణ), సంయుక్త కార్యదర్శిగా మహ్మద్ సయ్యద్ (మనం), సంయుక్త కార్యదర్శి పి. రామకృష్ణ (అక్షరకలం),కార్యదర్శిగా (మహిళ) మంజుల (డీడీ న్యూస్), కార్యదర్శిగా (కల్చరల్) జూలకంటి అశోక్ రెడ్డి (టీవీ 5),కార్యదర్శిగా (స్పోర్ట్స్) లింగయ్య (ఆంధ్రప్రభ), కార్యదర్శిగా (పబ్లిసిటీ) వరకాంతం కిరణ్ రెడ్డి (ఐ న్యూస్),ఎగ్జిక్యూటివ్ మెంబర్ లుగా జాజుల కృష్ణ (వార్త)ఎల్. సత్యనారాయణ (వెలుగు),కె. కనకయ్య (మన తెలంగాణ), ఎస్. మల్లేష్ (తెలంగాణ సంకల్పం), డి. ప్రేమ్ కుమార్ (ప్రజాపక్షం), పి. రమేష్(నమస్తే తెలంగాణ), ఎం. హరిప్రసాద్ (రాజ్ న్యూస్), పి. అశోక్ కుమార్ (అక్షర అన్వేషణ)అను ఎన్నుకున్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

నవతెలంగాణ-గుండాల

మండలకేంద్రంలోని పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మిక తనిఖీ చేశారు.శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ అధికారులు పనితీరును మెరుగు పరుచుకోవాలని లేనిచో విధుల్లోంచి తొలగిస్తామని హెచ్చరించారు. అధికార యంత్రాంగం మొత్తం అప్రమత్తంగా ఉండి పూర్తిస్థాయిలో సామాన్య ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ ఆకస్మిక తనిఖీలు జిల్లాలో నిరంతరంగా కొనసాగుతాయని అన్నారు.గుండాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ధాన్యం కొనుగోలు కేంద్రంలోని వివరాలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఆ సమయంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ధాన్యం కొనుగోలు సెంటర్‌లో టాబ్స్,మాయిశ్చరైజర్ మిషన్లు,ప్యాడి క్లీనర్స్ తదితర మౌలిక సదుపాయాలు లేకపోవడంతో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.పీఏసీఎస్ ముఖ్య కార్య నిర్వాహణ అధికారి వై.నాగయ్య,వ్యవసాయ విస్తరణాధికారి అందుబాటులో లేకపోవడంతో వ్యవసాయ విస్తరణ క్రాంతికుమార్‌లతో ఫోన్‌లో మాట్లాడుతూ బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.తేమ యంత్రాలు ధాన్యం కొనుగోలు సెంటర్‌లో అందుబాటులో లేకపోవడంతో వీరికి షోకాజ్ నోటీసులు ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ధాన్యం నిల్వ ఉండకుండా రైస్ మిల్లులకు తరలించాలని జిల్లా సహకార అధికారి,జిల్లా పౌర సరఫరాల అధికారులను ఆదేశించారు.గుండాల ముఖ్య కార్య నిర్వాహణ అధికారి(సీఈఓ) నాగయ్య,ఏఈఓ క్రాంతికుమార్‌లకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. తహశీల్దార్ కార్యాలయంలో రికార్డులను పరిశీలించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని తనిఖీ చేసి ప్రజలకు అందుబాటులో



ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు.ఆలేరు మండలంలో పలువురు అధికారులకు కలెక్టర్ షోకాజ్ నోటీసులు ఇచ్చారన్న సమాచారంతో గుండాల మండల అధికారులు కొందరు ఆఘమేఘాల మీద ఆఫీసులకు చేరుకున్నారని ప్రజలు చర్చించు కుంటున్నారు. వీరి వెంట రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి, తహసీల్దార్ జలకుమారి,మండల వైద్యాధికారి డా.హైమావతి,ఆర్ఐలు అనసూర్య, శ్రీనివాస్, ఇన్‌చార్జి ఎంపీఓ ధనుంజయ, పంచాయతీ కార్యదర్శి విజయ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

హామీలకే పరిమితమవుతున్న పాలకులు

నవతెలంగాణ-మునుగోడు

ఎన్నికల సమయంలో పాలకులు హామీలు ఇవ్వడం తప్ప అమలు చేయడం లేదని ,కల్వకుంట్ల గ్రామానికి బస్సు సౌకర్యం అనేది చిరకాల కోరికగా మిగిలిపోయినదని డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు కట్ట లింగస్వామి అన్నారు. గురువారం మండలంలోని కల్వకుంట్ల గ్రామంలో ఆ సంఘం గ్రామ శాఖ ఆరవ మహాసభ కట్ట ఆంజనేయులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో బస్సు సౌకర్యం కల్పించాలని పలుమార్లు అధికారులకు విన్నవించి ధర్నాలు, రాస్తారోకోలు చేశామన్నారు. అధికారులు స్పందించి రహదారి పర్యవేక్షణను చేయడం జరిగింది కానీ ఆ గ్రామం నుండి వేరే గ్రామాలకు లింక్ రోడ్లు లేకపోవడం వల్ల బస్సు సౌకర్యం నిలిచిపోయిందని తెలిపారు. గతంలో కల్వకుంట్ల నుండి వెల్మకన్నె వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి గత పాలకులు హామీ ఇచ్చి నెరవేర్చలేదన్నారు. సాంక్షన్ అయినా రోడ్డు నిర్మాణంకు టెండర్లను పిలిచి రోడ్డు నిర్మాణాన్ని చేపట్టాలని కోరారు. అనంతరం నూతన కమిటీని 16 మంది తో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులుగా బొందు అనిల్, కట్ట లింగస్వామి, సహాయక కార్యదర్శులుగా బొందు నవీన్, చేకూరి ప్రేమ్ సాగర్, కుక్కల మహేష్, ఉపాధ్యక్షులుగా కట్ట వెంకన్న, నారగోని పవన్, టి గణేష్, కమిటీ సభ్యులుగా బొందు శివ, పగిళ్ల సాయి తేజ, గౌరీ



శంకర్, శివ, విష్ణువర్ధన్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ నాయకులు పగిళ్ల మదును, పగిళ్ల పరమేష్, రైతు సంఘం మండల నాయకులు బొందు సుందరయ్య, పగిళ్ల యాదయ్య పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రజలను మోసం చేయడం కోసమే కేటీఆర్ పాదయాత్ర

- అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు యాత్రలు చేయలేదు
- ముందు కేసీఆర్‌ను ఫాం హౌస్ నుండి ప్రజల్లోకి రమ్మను
- ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేయడం కోసమే కేటీఆర్ పాదయాత్ర నాటకం ఆడుతున్నాడని, అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు యాత్రలు చేయలేదని, ముందు మీ నాన్న కేసీఆర్‌ను ఫాం హౌస్ నుండి ప్రజల్లోకి రమ్మని డిమాండ్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాజీ మంత్రికేటీఆర్‌ను డిమాండ్ చేశారు. తెలంగాణ లో కేటీఆర్ పాదయాత్ర చేస్తానని చేసిన ప్రకటనపై శుక్రవారం యాదగిరిగుట్టలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. కేటీఆర్‌కు పాదయాత్ర చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు.అసలు పాదయాత్ర చేయమని ఆయన్ను అడిగింది ఎవరని ప్రశ్నించారు. పదేండ్లు అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు యాత్రలు కేసీఆర్, కేటీఆర్ చేయలేదన్నారు.కేసీఆర్ పదియేళ్లుగా ముఖ్యమంత్రిగా ఉండి జిల్లాల పర్యటనకు వెళ్లలేదన్నారు. బస్సు వేసుకొని వస్తానని బడాయి కబుర్లు చెప్పడం తప్ప ఏ నాడు ప్రజల వద్దకు



వెళ్లలేదన్నారు.అధికారం పోగానే ఇప్పుడు నీకు, నీ అయ్యకు యాత్రలు గుర్తుకు వచ్చాయాఅని ప్రశ్నించారు.ప్రజా ప్రభుత్వం వచ్చిన కొద్దిరోజులకే ప్రజావ్యతిరేకత అంటు పాదయాత్ర చేస్తానని అంటున్న కేటీఆర్‌కు సిగ్గుండాలని అన్నారు.ప్రతిపక్ష నాయకుడిగా ఉండాలని జనం మిమ్మల్ని ఇంట్లో కుర్చీ పెడితే మీ అయ్య ఫామ్‌హౌస్‌లో పడుకున్నడు. ముందు మీ అయ్యను ఫామ్‌హౌజ్ యాత్ర నుంచి బయటకు తీసుకురా అని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలన నడుస్తుందన్నారు. తెలంగాణలో రైతులకు రుణమాఫీ చేశామని, ఇందిరమ్మ ఇళ్ల ఇస్తున్నాము,నిరుద్యోగులకు ఉద్యోగాలు, మహిళలు ఉచిత బస్సు సౌకర్యం కల్పించామన్నారు. ఐదు వందలకే గ్యాస్ అందిస్తున్నామన్నారు ఇవి ప్రజలకు తెలుపెందుకు మాత్రమే పాదయాత్రచేయలన్నారు. కానీ తెలంగాణా ప్రజలను మోసం చేసేందుకు డ్రామారావు పాదయాత్ర అవసరం లేదన్నారు. మీరు అధికారంలో ఉన్నప్పుడు కనీసం ఒక్క రోజు కూడా ప్రజలను పలుకరించే దిక్కు లేదన్నారు.కేటీఆర్ పాదయాత్ర అంటు అప్పుడే జనాన్ని రెచ్చగొట్టడానికి ప్రయత్నిస్తున్నవా అని మండిపడ్డారు.నువ్వు పాదయాత్ర ప్రకటన ఎందుకు చేశావో ప్రజలందరికి తెలుసన్నారు. కేసీఆర్ తర్వాత బీఆర్ఎస్ నాయకుడిని నేనే,ప్రతిపక్షహోదా నాకే రావాలని అని చెప్పుకోవడానికే పాదయాత్ర చేస్తున్నట్లు కొత్త కథ కడుతున్నట్టు కనిపిస్తోందన్నారు. హరీష్ రావు ను కంట్రోల్ చేయడం కోసమే ఎత్తులు వేస్తున్నావని,మీ పాదయాత్ర ఐడియాలు ప్రజలపైన ప్రేమతో కాదని హరీష్‌రావుపై ద్వేషంతోనే అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి,బట్టివిక్రమార్క ప్రజల కోసం పాదయాత్ర చేస్తే జనం నీరాజనాలు పడుతారన్నారు. పనికి మాలిన ఆలోచనలు ఆపి బాధ్యతాయుతమైన ప్రతిపక్ష పాత్రపోషించాలని హితవు పలికారు.

ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

నవతెలంగాణ-చిట్యాల

ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం కారణంగా తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కత్తుల లింగస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం గుండ్రాంపల్లి గ్రామంలో తడిసిన ధాన్యాన్ని పరిశీలించి రైతులతో కలిసి మాట్లాడుతూ 15 రోజుల నుండి రైతులు ధాన్యాన్ని మార్కెట్లో పోసి ఎండబెట్టినా మ్యాచర్ వచ్చినా దిగుమతి అయితలేదనే సాకుతో అధికారులు కొనుగోలు చేయకపోవడంతో వర్షానికి పంట నేలపాలయ్యిందన్నారు. నిర్లక్ష్యానికి



కారణమైన ప్రభుత్వ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి కత్తుల యాదయ్య, రైతులు జెట్ట మల్లేష్, గంజి భాస్కర్, రాచకొండ మల్లయ్య, జోగు సత్తయ్య, ఆకుల సుగుణమ్మ, రాచకొండ పద్మ, బుస్సు విజయ్, బుస్సు అశోక్ పాల్గొన్నారు.

టీటీడీ బోర్డు మెంబర్‌ను కలిసిన కసిరెడ్డి శేఖర్ రెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

తెలంగాణ నుండి టీటీడీ బోర్డు మెంబెర్‌గా ఎన్నికైన నన్నూరి నర్సిరెడ్డిని టీడీపీ నల్లగొండ పార్లమెంట్ కన్వీనర్ కసిరెడ్డి శేఖర్ రెడ్డి, మాజీ వాణిజ్య సెల్ అధ్యక్షులు దుర్గారావు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు.

జవహర్ నవోదయలో సర్దార్ వల్లభాయి పటేల్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-పెద్దవూర


మండంలోని చలకుర్తిలోని జవహర్ నవోదయ విద్యాలయంలో గురువారం సర్దార్ వల్లభాయి పటేల్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యాలయ ప్రాంగణం నుండి కుంకుడు చెట్టు రోడ్డు కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు.

నియోజకవర్గంలో అంబరాన్ని అంటింన దీపావళి వేడుకలు

నవతెలంగాణ-పెద్దవూర

సాగర్ నియోజకవర్గంలో గురువారం దీపావళి వేడుకలు అంబరాన్ని అటుకున్నాయి. రంగ రంగ వైభవంగా నిర్వహించారు. గురు, శుక్రవారాల్లో అన్ని మండలాల లో మహిళలు ప్రత్యేకంగా లక్ష్మిదేవి పూజలు నిర్వహించారు. సాయంత్రం వేళలో వాకిళ్లముందు అందమైన ముగ్గులు వేసి ప్రమిదలు వేలిగించి రకరాల రంగుళ క్రాకర్లు, పటాసలు కాల్చి సందడి చేశారు.

ప్రమాదకరంగా మారిన రోడ్డు గుంతలు



నవతెలంగాణ-గరిడేపల్లి

మండలంలోని పొనుగోడు మర్రికుంట మధ్యలోని రహదారిపై పెద్ద గుంత ఏర్పడి ప్రమాదాలకు నిలయంగా మారింది. రహదారిపై రాత్రివేళ ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులు గుంతలు కనిపించక ప్రమాదాల భారీన పడుతూ ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. ఈ రహదారిలో గుంతల వల్ల వ్యవసాయదారులు తెచ్చే ఎరువులు, దాన్యం ట్రాక్టర్లు గుంతలో పడి వాహనాల దెబ్బతిని రోడ్డుపై నిలిచిపోయి రైతులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. ఆటోలు ట్రాక్టర్లు బైకులు ఇతర వాహనాలు గరిడేపల్లి సూర్యాపేట మధ్య రాకపోకలు ఎక్కువగా ఉండడంతో గుంతల రహదారి కారణంగా ఇబ్బందులు పడుతూ ప్రయాణిస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి గుంతలు పూడ్చాలని పలువురు కోరారు.

నిర్మాణరంగ కార్మికుల సంక్షేమ బోర్డు రక్షణకు ఉద్యమించాలి

నవతెలంగాణ -నల్లగొండ కలెక్టరేట్

భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమ బోర్డు రక్షణకోసం ఉద్యమించాలని సీఐటీయూ మండల కన్వీనర్ భీమగాని గణేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం తిప్పర్తి మండల కేంద్రంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు అనేక సంవత్సరాలు పోరాడి వెల్ఫేర్ బోర్డు సాధించుకున్నారని ఆ వెల్ఫేర్ బోర్డు నుండి కార్మికులకు సుమారు 11 రకాల స్కీములు కార్మికులకు అందుతున్నాయని అన్నారు. అందులో ప్రభుత్వం తన



పని నుండి తప్పుకోవడానికి నాలుగు రకాల స్కీములను టెండర్ ప్రక్రియ ద్వారా ప్రయివేటు ఇన్సూరెన్స్ సంస్థలకు అప్పజెప్పి వెల్ఫేర్ బోర్డును నిర్వీర్యం చేసే కుట్ర కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయని ఆరోపించారు. వెల్ఫేర్ బోర్డులో నిధులను అడ్వైజరీ కమిటీద్వారా కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేయాలని, దారి మళ్లించిన నిధులను తిరిగి బోర్డులో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు మన్నెంబిక్షం, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు ముర్సు బిక్షం, పల్లె జానయ్య, మండల అధ్యక్ష కార్యదర్శులు జాకెట్ కవిరాజ్, సిరసవడ గీరి, కిరణ్, సైదులు, సురేష్, శ్రీను, ప్రసాద్, మనిక్యం, సైదులు, జానయ్య, యాదయ్య, సురేష్, సన్ని, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేయాలి

నవతెలంగాణ-గరిడేపల్లి

ఉచిత ఇసుక విధా నాన్ని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని సీఐటీయూ మండల అధ్యక్షులు వం గూరు ఉపేందర్ కోరారు. మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో తహసీల్దారు బండ కవితకు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఇసుక రేట్లు ఆకాశాన్ని అంటడంతో ఇండ్లు రోడ్లు భవన నిర్మాణ పనులు నిలిచిపోవడంతో కార్మికులు రోడ్డున పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేద మధ్య తరగతి కుటుంబాలకు ఇండ్లు నిర్మించుకునే విధంగా అంక్షలు లేకుండా పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాదిరిగా ఉచితంగా ఇసుకను అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జంజనం కోటేశ్వరరావు, నరహరి సైదా హుస్సేన్ కోడి గురువయ్య బిక్షం ప్రసాద్ రవి నాగుల్ మీరా కాజా తదితరులు పాల్గొన్నారు.

జేఎల్ ఫలితాల్లో యర్రకుంట తండా వాసికి 41వ ర్యాంకు

నవతెలంగాణ-చింతలపాలెం

టీజీపీఎస్సీ జేఎల్ 2 ఫలితాలలో యర్రకుంట తండ గ్రామానికి చెందిన భూక్యా రాంబాబుకు మల్టీజోన్-1లో 41వ ర్యాంక్ సాధించి జూనియర్ లెక్చరర్ (చరిత్ర)ఉద్యోగానికీ అర్హత పొందినట్టు తెలిపారు. మల్టీ జోన్ -2లో 18వ ర్యాంక్ లో నిలిచారని, ఈపోటి పరీక్షల కోసం తాను ఎటువంటి కోచింగ్ తీసుకోలేదని, పట్టుదలతో ఓ ప్రణాళిక ప్రకారం చదివినట్లు చెప్పారు. మండల కేంద్రంలో జడ్పీ ఉన్నత పాఠశాలలో పదోతరగతి వరకు చదివిన రాంబాబు ఓయూలో ఎంఏ (చరిత్ర)పూర్తి చేసినట్లు తెలిపారు.

9వతేదీ వరకు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు



నవతెలంగాణ-తిరుమలగిరి

నవంబర్ 1నుండి 9వరకు జరిగే అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గడ్డం సదానందం, సూర్యాపేట జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ ప్రజలకు పిలుపునిచ్చారు. నవంబర్ 3న తిరుమలగిరి మండల కేంద్రంలో కామ్రేడ్ పొట్ల రామ నరసయ్య స్థూప నిర్మాణానికి శంకుస్థాపన జరుగుతుందని, ఈ కార్యక్రమానికి సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కమిటీ సభ్యులు, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య హాజరవుతున్నారన్నారు. శుక్రవారం తిరుమలగిరి మండల కేంద్రంలో స్తూప నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొట్ల రామ నరసయ్య తిరుమలగిరిలో జన్మించి సెకండరీ విద్య చదివి, భూమికోసం భుక్తి కోసం పీడిత ప్రజల విముక్తి కోసం ప్రజా పోరాటాలను నిర్మిస్తున్న క్రమంలో ఆనాటి వెంగళరావు ప్రభుత్వం 1976 నవంబర్ మూడవ తేదీన హైదరాబాదులోని మలక్పేట ప్రాంతంలో అరెస్టు చేసి తీవ్రమైన చిత్రహింసలు పెట్టి ఎలాంటి రహస్యాలు రాబట్టలేక నాటి నర్సంపేట తాలూకా చిలకలగుట్ట అడవుల్లో ఎదురు కాల్పుల పేరుతో చంపేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ తుంగతుర్తి డివిజన్ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్,అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు పేర్ల నాగయ్య,సామాజిక తెలంగాణ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కొత్తగట్టు మల్లయ్య, పార్టీ డివిజన్ నాయకులు కందుకూరి కొండయ్య, టియుసిఐ నాయకులు మామిడి సుధాకర్, నాయకులు రాయల రాజ్ కుమార్, కొమ్ము సోమన్న పాల్గొన్నారు.

బీసీ గర్జనను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఈనెల 3న మిర్యాలగూడలో ఎన్ఎస్పి క్యాంపులో బీసీ గర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని బీసీ సంఘాల జేఏసీ నాయకులు తమ్మడబోయిన అర్జున్, అన్నబీమోజు నాగార్జున చారి, మారం శ్రీనివాస్, కొల సైదులు, దాసరాజు జయరాజు, తిరుమలగిరి అశోక్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక గ్రంథాలయంలో గర్జన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీలు అధిక సంఖ్యలో హాజరై విజయంగా చేయాలని కోరారు. ప్రభుత్వాలు మారినా బీసీల బతుకులు మారడం లేదని రాజ్యాధికారం కోసం బీసీలు ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జంగిరాల నాగరాజు నల్లగంతుల నాగభూషణం, గాదుగోని మహేష్ గౌడ్, పున్న రాములు, క్రాంతి శ్రీనివాస్ యాదవ్, చేగొండి మురళి యాదవ్, ఈశ్వర చారి, ఆధారపు మురళి, నక్క శేఖర్, కొంకా రేవంత్ కుమార్, బంటు దుర్గయ్య పాల్గొన్నారు.

ఎల్ఓసీ అందజేత

నవతెలంగాణ-నకిరేకల్

కేతపల్లి మండల కేంద్రానికి చెందిన బోల్క సింధు అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. మెరుగైన వైద్యం కోసం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన రూ. 1.75 లక్షల ఎల్ఓసీని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం శుక్రవారం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



న్యాయవాది నరసింహారెడ్డి దంపతులకు సంతాపం

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన న్యాయవాది బొబ్బలి నరసింహారెడ్డి, సరోజ దంపతుల మృతదేహాలను స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం శుక్రవారం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

హక్కుల పరిరక్షణకు ఐక్య ఉద్యమాలు

నవతెలంగాణ-మిర్యాలగూడ

హక్కుల పరిరక్షణకు ఐక్య ఉద్యమాలు జరపాలని ఏఐటీయూసీ డివిజన్ కార్యదర్శి మమ్మద్ సయిద్ పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ 105 ఆవిర్భావ దినోత్సవం వేడుకల్లో భాగంగా శుక్రవారం కారు జీపు అడ్డా వద్ద జెండా ఆవిష్కరించి కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. ఎన్నో పోరాటాల ఫలితంగా సాధించుకున్న 44 చట్టాలను కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లుగా చేసి కార్మిక వర్గంపై దాడికి పూనుకోవడం హేయమైన చర్య అన్నారు. రాష్ట్రంలో అన్ని విభాగాలలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు. దళిత హక్కుల పోరాట సమితి నియోజకవర్గ కన్వీనర్ వలపట్ల వెంకన్న కారుజీపు అడ్డా సంఘం అధ్యక్షులు వినోద్ నాయక్. గోపాల్ నాయక్. అస్గర్ అలీ. బుచ్చి రాములు. సైదులు. దేవర వెంకన్న. శ్రీనివాస్. సురేష్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
శనివారం | నవంబర్ 02 , 2024 | www.navatelangana.com

పాత కక్షలతో ఘర్షణ

నవతెలంగాణ-చింతలపాలెం

మండల పరిధిలోని పిక్లానాయక్ తాండ గ్రామంలో పాత కక్షలతో ఘర్షణ చోటు చేసుకుందని ఎస్సై అంతిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువారం రాత్రి సుమారు 9 గంటల సమయంలో పిక్లా నాయక్ తాండ గ్రామానికి చెందిన భూక్య రవీందర్, అతని అన్న భూక్య రఘు ఇంటి పైన అజ్మీర చందు, బనావత్ శివ మరి కొంతమందితో కలిసి పాత కక్షలు మనసులో పెట్టుకొని దీపావళి టపాసులు ఇంటిముందు కాలుస్తున్నారు. అనే అభియోగంతో రవీందర్ ఇంటిపై దౌర్జన్యంగా దాడి చేసి, రవీందర్ ఇంటిలోని కారు, టీవీ, ఏసి, ఫ్రిడ్జ్, సోఫా, బెడ్ రూమ్ డోర్ అన్నింటిని డ్యామేజ్ చేసినారన్నారు. ఈ దాడిలో రవీందర్ వారి నుండి తప్పించుకొని పారిపోయిననాడని, అనంతరం చందుతో పాటు వచ్చిన వ్యక్తులు అందరూ రవీందర్ అన్న అయిన రఘు ఇంటిపై కత్తులు, గొడ్డళ్ళు, కొడవలి, కర్రలు, కారంపొడి, రాళ్లతో దాడి చేసి అట్టి దాడిలో రఘుని, రఘు కుమారులు అయినా గణేష్, సాయిపై దాడి చేసి రఘు ఇంటిలోని టీవీ, బైక్‌ని డ్యామేజ్ చేసినారు. ఇట్టి దాడిలో పాల్పడిన వ్యక్తులపై భూక్య రఘు ఫిర్యాదు మేరకు సదరు వ్యక్తులపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించడం జరిగిందన్నారు.

కొవ్వొత్తుల ప్రదర్శన

నవతెలంగాన-చిట్యాల



మహిళలు, విద్యార్థినులపై జరుగుతున్న లైంగికదాడులను, లైంగిక వేధింపులను నిరోధించే దిశగా పాలకుల చర్యలు ఉండాలని ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ డిమాండ్ చేశారు. చిట్యాలలో శుక్రవారం రాత్రి ఆడ పిల్లలను బ్రతుకనివ్వాలి, చదవ నివ్వాలని కోరుతూ దీపావళి పండుగ సందర్భంగా ఐద్వా ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించి, మృతి చెందిన చిన్నారులకు, మహిళలకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాలు పాల బాల నర్సమ్మ, జిట్ట యాదమ్మ,పాల వరలక్ష్మి, చేగూరి కవిత, లక్ష్మమ్మ, మల్లమ్మ, యాదమ్మ, తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు అందరూ సహకరించాలి

- ఎన్యుమరేటర్లు పకడ్బందీగా వివరాలను సేకరించాలి
- కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నల్గొండ జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు అందరు సహకరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు.ముఖ్యంగా సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించే ఎన్యుమరేటర్లు పకడ్బందీగా వివరాలను సేకరించాలన్నారు.శుక్రవారం ఆమె సమగ్ర కుటుంబ సర్వే విషయమై సంబంధిత అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రతి ఎన్యుమరేటర్ వద్ద ఎన్యుమరేషన్ మ్యాపు, స్టిక్కర్, ఇండ్ల జాబితా తప్పనిసరిగా ఉండాలన్నారు. మున్సిపల్ పట్టణ ప్రాంతాలలో నిర్దేశించిన ఎన్యుమరేటర్లతోపాటు, రిజర్వులో మరికొంతమంది ఎన్యుమరేటర్లను సిద్ధంగా ఉంచాలన్నారు. గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శులు,ఎంపిఓ లు ఎన్యుమరేటర్ల సర్వే ను పరిశీలించాలని అన్నారు. సమగ్ర కుటుంబ సర్వే కు వచ్చే ఏన్యుమరేటర్లకు ప్రజలు సహకరించాలని కోరారు. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, సిపిఓ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్లు, ఆర్డీవోలు తదితరులు ఈ టెలికాన్ఫరెన్సు కు హాజరయ్యారు.



4న జిల్లాకు రాష్ట్ర బీసీ కమిషన్ రాక : కలెక్టర్

తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల వారిగా కల్పించాల్సిన అవసరమైన రిజర్వేషన్ల దామాషాను పేర్కొనే విషయంపై తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్ నిర్వహిస్తున్న బహిరంగ విచారణలో భాగంగా ప్రజాభిప్రాయ సేకరణ నిమిత్తం ఈనెల 4న రాష్ట్ర బీసీ కమిషన్ నల్గొండ జిల్లాకు రానున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. రాష్ట్ర బీసీ కమిషన్ రాక ఏర్పాట్ల విషయమై శుక్రవారం ఆమె తన చాంబర్‌లో అదనపు కలెక్టర్, బీసీ సంక్షేమ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మెన్ నిరంజన్ అధ్యక్షతన సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి, వెనుకబడిన తరగతుల శాఖ కమిషనర్‌లు జిల్లాకు రానున్నట్లు వెల్లడించారు. కమిషన్ ఆ రోజు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఉమ్మడి నల్గొండ జిల్లాకు సంబంధించిన సామాజిక వర్గాల వారు, ప్రజాప్రతినిధులు, ఆసక్తి ఉన్నవారి నుండి స్థానిక సంస్థల వారిగా కల్పించాల్సిన అవసరమైన రిజర్వేషన్ల దామాషాపై వివిధ వర్గాల వారి అభిప్రాయాలను రాతపూర్వకంగా స్వీకరించనున్నట్టు తెలిపారు. నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఉదయాదిత్య భవన్లో ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నల్గొండ జిల్లాకు సంబంధించి, మధ్యాహ్నం 12 గంటల నుండి1.30 వరకు సూర్యాపేట జిల్లాకు సంబంధించి, ప్రజాభిప్రాయ సేకరణ ఉంటుందని మధ్యాహ్నం 1.30 నుండి 2.30 గంటల వరకు భోజన సమయం ఉంటుందని, మధ్యాహ్నం 2.30 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు యాదాద్రి భువనగిరి జిల్లాకు సంబంధించిన ప్రజాభిప్రాయ సేకరణ ఉంటుందని తెలిపారు. అభిప్రాయాలను దరఖాస్తు తోపాటు, ప్రభుత్వం నిర్దేశించిన ప్రొఫార్మాలో 6సెట్లను బీసీ కమిషన్ కు సమర్పించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా బీసీ సంక్షేమ అధికారి కాజా నజీమ్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సాహితీ దశాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

తెలంగాణ సాహితి ఉమ్మడి నల్లగొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదివారం యుటిఎఫ్ భవన్ నల్లగొండలో నిర్వహించే తెలంగాణ సాహితీ దశాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షులు కుకుడాల గోవర్ధన్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ మహమ్మద్ హసేన శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఉదయం ప్రారంభ సభలో సమాజం సాహిత్యం అనే అంశంపై ప్రధాన వక్తగా ప్రముఖ సాహితీవేత్త విమర్శకులు డాక్టర్ సుంకిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా తెలంగాణ సాహితీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ఆనందాచారి, విశిష్ట అతిథిగా ప్రముఖ కవయిత్రి డాక్టర్ బండారు సుజాత, అతిథులుగా ఏ. మోహనకృష్ణ, తెలంగాణ సాహితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రముఖ బాలసాహితీవేత్త కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, ప్రముఖ సాహితీ విమర్శకులు డాక్టర్ సాగర్ల సత్తయ్య, యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ముదిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు పాల్గొంటారని తెలిపారు. అనంతరం జరిగే సాహిత్య సదస్సులో ప్రముఖ కవి మునాస వెంకట్, కవి గాయకుడు ఏభూసి నర్సింహ, ప్రముఖ కవి వేముల వెంకటేశ్వర్లు, రెండవ సమావేశంలో జరిగే సాహిత్య సదస్సులో ప్రధాన వక్తగా ప్రముఖ రచయిత భూతం ముత్యాలు, ప్రముఖ కథా రచయిత శీలం భద్రయ్య, ప్రముఖ బాలసాహితివేత్త పుప్పాల కృష్ణమూర్తి, మూడో సమావేశంలో సాహిత్య సదస్సులో ప్రధానవక్తగా ప్రముఖ వాగ్గేయ కారులు సృజన సాహితీ అధ్యక్షులు పెరుమాళ్ళ ఆనంద్, ఉనికి సాహిత్య వేదిక అధ్యక్షులు బండారు శంకర్ పాల్గొంటారని పేర్కొన్నారు.మధ్యాహ్నం సెషన్ లో కవి సమ్మేళనం లో ప్రముఖ సాహిత్య వేత్త డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని తెలిపారు.

ముగింపు సభలో ముఖ్యఅతిథిగా దాశరధి పురస్కార గ్రహీత వేణు సంకోజు పాల్గొంటారని తెలిపారు. తెలంగాణ సాహితి దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో డిగ్రీ, పీజీ విద్యార్థులకు నిర్వహించిన కవితల పోటీలలో విజేతలకు బహుమతి ప్రధానం చేయబడుతుందని, కవితల పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రశంశా పత్రాలు అందజేయబడుతుందని పేర్కొన్నారు.కావున కార్యక్రమంలో జిల్లాకు చెందిన సాహితీవేత్తలు, కవులు, రచయితలు, డిగ్రీ, పీజీ విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

కుదేలైన రియల్ ఎస్టేట్ రంగం

- అప్పులు తెచ్చి మరి రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడులు పెట్టిన వ్యాపారుల దీన స్థితి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

రియల్ ఎస్టేట్ రంగం కుదేలైంది. అమ్మేవారున్నా, కొనేవారు లేక రియేలుటర్లు విలవిలలాడుతున్నారు. ముఖ్యంగా ఆరు నెలలుగా రియల్ ఎస్టేట్ రంగం నేల చూపులు చూస్తుంది.ఆలేరు నియోజకవర్గం కేంద్రం, ఆలేరు మండల పరిసర ప్రాంతాలలో, చుట్టూ ఉన్న రాజపేట,యాదగిరిగుట్ట, మోటకొండూరు, గుండాల, ఆత్మకూరు ఏ మండలాలలో చూసిన దీనస్థితి కనబడుతుంది. అపార్ట్మెంట్ ఫ్లాట్లను కొనేవారు లేక బిల్డర్లు దిక్కుతోచని స్థితిలో పడిపోతున్నారు. మేం పెట్టిన పెట్టుబడి వచ్చిన చాలు అంటూ తలలు పట్టుకుంటున్నారు. గతంలో బిల్డర్లకు అడ్వాన్సులు ఇచ్చి మరి ఇళ్లను కట్టించుకునేవారు. ఫ్లాట్ల అమ్మకాలు జరగక అటు బిల్డర్లు ఇటు ల్యాండ్ షేర్ హోల్డర్లు ఏం చేయాలో తెలియక అయోమయ పరిస్థితిని ఎదుర్కొంటున్నారు.ల్యాండ్ షేరు హోల్డర్లైతే ఎందుకు అంత కు తెగ నమ్ముకుని బయటపడే ప్రయత్నం చేస్తున్నారు. బిల్డర్లు మాత్రం అసలుకు వడ్డీ పెరిగి పెట్టుబడి ఎక్కువై బ్రతుకు జీవుడా అంటూ కాలం గడుపుతున్నారు. మునుముందు ఫ్లాట్ల ధరలు మరింత దిగే అవకాశం ఉందని, అంతేగాక కొనుగోలుదారుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయిందని మార్కెటింగ్ వర్గాలు తెలిపాయి.

వైభవంగా గిరిప్రదక్షిణ

- హాజరైన కలెక్టర్ హనుమంతరావు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి జన్మ నక్షత్రం స్వాతి సందర్భంగా దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే గిరిప్రదక్షిణ వైభవంగా కొనసాగింది. శుక్రవారం ఆరున్నర గంటలకు పాదాల నుండి ప్రదక్షిణ ప్రారంభమై తిరిగి అదే స్థలంలో ముగింపు జరిగింది. గిరి ప్రదక్షిణకు కలెక్టర్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ప్రదక్షిణ అనంతరం భక్తులు లక్ష్మీనర్సింహాస్వామిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈఓ భాస్కరరావు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయం

- నల్లగొండ మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి
- వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- ఐకాన్ హాస్పిటల్ ఎండి కోడే శశాంక్
- 15వతేదీ వరకు శిబిరం కొనసాగింపు

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

నిత్యం విధి ఒత్తిడిలో ఉండి మానసిక ఇబ్బందులకు గురవుతున్న జర్నలిస్టులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని నల్లగొండ మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, నల్లగొండ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ అటానమస్ ఆధ్వర్యంలో ఐకాన్ హాస్పిటల్ సహకారంతో జర్నలిస్టులకు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. ఈ మెగా హెల్త్ క్యాంప్ ను అందరు జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులు వినియోగించుకుని ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవాలని సూచించారు. హైదరాబాద్ కు దీటుగా నల్లగొండలో అత్యధిక వైద్య సేవలు అందిస్తున్న ఐకాన్ హాస్పిటల్ కు ప్రతి ఒక్కరూ సహకారం అందించాలన్నారు. పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఆసుపత్రి నిర్వహకులు కూడా సహకారం అన్నారు. ఐకాన్ హాస్పిటల్ ఎండి కోడే శశాంక్ మాట్లాడుతూ జర్నలిస్టులందరూ తమ ఆస్పటల్ సహకారంతో అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సీనియర్ డాక్టర్ల బృందం, అత్యాధునిక సాంకేతిక మెడికల్ ఏక్విప్ మెంట్ ద్వారా జర్నలిస్ట్ కుటుంబాలకు బీపి, షుగర్, థైరాయిడ్, విష జ్వరాలు, కీళ్ళ సమస్యలు, ఊపిరి తిత్తుల సమస్యలు, గ్యాస్ట్రో, యూరో, గుండె, వెన్నెముక, మెదడు, నరాలకు సంబందించిన అన్ని రకాల సమస్యలకు ఉచిత టెస్ట్లు, మెడిసిన్ సలహాలు, సూచనలు సేవలందించనున్నామన్నారు. నవంబర్ 15 వరకు జర్నలిస్ట్ ల కోసంఈ కార్యక్రమం కొనసాగుతుందని ప్రతి ఒక్కరు మీ, మీ కుటుంబ సభ్యుల ఆరోగ్యం కోసం కొంత సమయం కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్అబ్బగోని రమేష్ గౌడ్, కౌన్సిలర్లు కేసాని వేణుగోపాల్ రెడ్డి, ఎడ్ల శ్రీనివాస్, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పిఏ మధుసూదన్ రెడ్డి, డాక్టర్లు గుండె వైద్య నిపుణులు డాక్టర్ రవిశంకర్ కన్నా, నరాల వైద్య నిపుణులు డాక్టర్ సాయి మౌనిక చెరుకూరి, గ్యాస్ట్రో వైద్యానిపుణులు డాక్టర్ వై శశింద్ర, మత్తు వైద్య నిపుణులు డాక్టర్ కడిమి సాయి లావణ్య, ఎముకలు జిల్లా శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ బచ్చు రాజేంద్రప్రసాద్, ప్రెస్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పులిమామిడి మహేందర్ రెడ్డి, గాదె రమేష్, సీనియర్ జర్నలిస్ట్ ఫహీం, టియుడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు గుండగోని జయశంకర్ గౌడ్, జర్నలిస్టులు వెంకట్ రెడ్డి, హరిప్రసాద్, సల్వాది జానయ్య, మేకల రమేష్, భూపతి రాజు, మక్బుద్, ఎన్నమల్ల రమేష్ బాబు, దండంపల్లి రవికుమార్, ఉబ్బని సైదులు, చింత యాదగిరి, కత్తుల యాదగిరి, పెద్దగోని మధు, కట్ట యాదగిరి, జిల్లా రాజశేఖర్, చారి, శివ తదితరులు పాల్గొన్నారు.



నేటినుంచి కార్తీక మాస పూజలు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని భీమ లింగేశ్వర స్వామి దేవాలయంలో నేటి నుండి 4వ తేదీ వరకు కార్తీక మాస పూజలు జరుగుతాయని ఈవో కొండారెడ్డి తెలియజేశారు. 15న కార్తీకమాస జ్వాలారోహణం జరుపబడుతుందన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఇష్ట దైవమైన శివాలయంలో జరిగే పూజా కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. ఆలయ పూజారులు రెంటాల రవి శర్మ దేవులపల్లి సుబ్రహ్మణ్య శర్మ ఈ పూజ కార్యక్రమం నిర్వహిస్తారన్నారు.

'కార్మికుల పక్షాన అలుపెరగని పోరాటాలు'

నవతెలంగాణ-మునగాల



కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఏఐటీయూసీ అలుపెరుగని పోరాటాలు చేస్తుందని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మేకలో శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మునగాలలో సంఘం105 వ అవిర్భావ దినోత్సవం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల పక్షాన పార్లమెంటు లోపల, బయట అనేక ఉద్యమాలు నిర్వహించిందని గుర్తుచేశారు.ఈ 10న కోదాడలో జరిగే బీహార్ వలస కార్మికుల స దస్సును జయప్రదం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమం లో ఏఐటీయూసీ మండల అధ్యక్ష కార్యదర్శులు జక్కుల వీరశేఖర్, సారెడ్డి రాఘవరెడ్డి, పట్టణ అధ్యక్షుడు మహేష్, గురుస్వామి, కరుణాకర్, కమలమ్మ, పాల్గొన్నారు.

జిల్లా గ్రంధాలయ చైర్మెన్‌కు సన్మానం

నవతెలంగాణ-హుజూర్ నగర్

రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి నలమాధ ఉత్తంకుమార్ రెడ్డి ప్రియా శిష్యుడు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు ను శుక్రవారం కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేసిసన్మానించారు అనంతరం వారు మాట్లాడుతూ హుజూర్ నగర్ గ్రంథాలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గళ్ళ వెంకటేశ్వర్లు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కస్తాల శ్రావణ్ కుమార్ మేళ్లచెరువు ముక్కంటి ఎడవల్లి వీరబాబు సైదులు తదితరులు పాల్గొన్నారు.

పట్టణ అధ్యక్షునిగా నల్ల సత్యనారాయణ గౌడ్

నవతెలంగాణ - చండూర్

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ పట్టణ అధ్యక్షునిగా నల్ల సత్యనారాయణ గౌడ్ ఎన్నికయ్యారు. నియామక పత్రాన్ని ఆ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్ గాంధీభవన్‌లో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్‌కు, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి గండారి నరసింహ, మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు రావిరాల రాజేంద్రప్రసాద్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రారంభమైన సమగ్ర కుటుంబ సర్వే

నవతెలంగాణ-మర్రిగూడ

మండలములోని అన్ని గ్రామాల్లోనూ శుక్రవారం సామాజిక, ఆర్థిక, విద్య ఉపాధి, రాజకీయ, కుల, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో నిర్వహించిన సర్వేను మండల స్పెషల్ ఆఫీసర్ బి వేణుగోపాల్ పరిశీలించారు. అయన వెంట తహసీల్దార్ బక్క శ్రీనివాసులు, ఎంపీడీఓ మున్నయ్య ఉన్నారు.

డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపుపై హర్షం

- సీఎం, బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఫ్లెక్సీలకు పాలాభిషేకం

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



తెలంగాణలోని సంక్షేమ వసతి గృహాలు, అన్ని రకాల గురుకులాలు, పలు శాఖలకు చెందిన అనుబంధం వసతి గృహాలలోని విద్యార్థులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం డైట్, కాస్మోటిక్ చార్జీలను పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. విషయం పట్ల ఉమ్మడి నల్లగొండ జిల్లా బీసీ గురుకులాల ఆర్సీఓ సంధ్యారెడ్డి, గురుకులాల ప్రిన్సిపాల్‌లు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని దేవరకొండ రోడ్డులో గల బీసీ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో సీఎం రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. గురుకులాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ఇంకా నాణ్యమేన పౌష్టిక ఆహారం, కాస్మోటిక్స్ అందించాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హర్షనీయమని, డైట్ కాస్మోటిక్ చార్జీలు పెంచడం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వారు చదువులో రాణించడానికి దోహదపడుతుందని పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని 1వ వార్డు లింగారెడ్డిగూడెం గ్రామానికి చెందిన బొబ్బల పెద్దిరెడ్డికి 60వేల రూపాయలు, సుర్కంటి సత్తిరెడ్డికి రూ.46,500 చెక్కులు ముఖ్యమంత్రి సహాయనిధి కింది మంజూరయ్యాయి.శుక్రవారం ఆ గ్రామంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు సుర్కంటి వెంకట్‌రెడ్డి చెక్కులను వారికి అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో చెక్కులు మంజూరైనట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కోరగోని లింగస్వామి, కాంగ్రెస్‌పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు సుర్కంటి చిన్నవెంకట్‌రెడ్డి, లీగల్ సెల్ నాయకులు తొర్పునూరి ఈశ్వర్‌గౌడ్, నాయకులు ఊదరి యాదయ్య, బొమ్మిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సుర్కంటి భగవంతరెడ్డి, తొర్పునూరి లింగస్వామిగౌడ్, నల్ల బాలయ్య, పి.రాములు, చింతల శివప్రసాద్, బొమ్మిరెడ్డి నిఖిల్‌వర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

సర్వే సామగ్రి పంపిణీ

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ మున్సిపల్ పరిధిలో సామాజిక, ఆర్థిక, విద్య ఉపాధి, రాజకీయ, కుల సర్వే ఎన్యుమరేటర్లకు సామగ్రిని తహసీల్దార్ ఎస్ హరిబాబు, స్పెషల్ ఆఫీసర్ ఎడిఎ బి దేవ్ సింగ్, మున్సిపల్ కమిషనర్ ఎండీ యూసుఫ్‌లు శుక్రవారం ఉదయం నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు పంపిణీ చేశారు. మిర్యాలగూడ మున్సిపల్ పరిధిలో సుమారు 25 వేల ఇండ్లు ఉండగా సుమారు 294 మంది ఎన్యుమరేటర్లకు సామాగ్రి అందజేశారు. సర్వే నమోదు సామగ్రి అందజేశారు. తొలుత వారినుద్దేశించి వారు మాట్లాడుతూ జాగ్రత్తగా సర్వే నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీపీఓ సోమయ్య, డీఇఇ వెంకన్న, రెవిన్యూ ఆఫీసర్ జ్ఞానేశ్వరి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటరమణ, టీపిఎస్ అంజయ్య, హెల్త్ అసిస్టెంట్ ఎండీ జాఫర్ అలీ, సాంబయ్య దయాకర్ రెడ్డిలున్నారు.

కమ్యూనిస్టు అమరవీరుల త్యాగాలు వృథా కావు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

దున్నే వారికే భూమి దక్కాలనే నినాదంతో పోరాడిన కమ్యూనిస్టు విప్లవ వీరుల త్యాగాలు వృధా కావని, సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శులు ఆర్.జనార్ధన్, మామిడాల భిక్షపతి అన్నారు. కమ్యూనిస్టు విప్లవకారులపై ప్రభుత్వం బూటకపు ఎన్కౌంటర్లని పేర్కొన్నారు. శుక్రవారం రెండు సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ పార్టీల ఆధ్వర్యంలో నవంబర్ 1 నుండి 9 వరకు అమర వీరుల సంస్మరణ సభల కార్యక్రమాలలో భాగంగా, ఆలేరు రైల్వే గేట్ వద్ద న్యూడెమోక్రసీ కార్యాలయంలో ఇక్కిరి సహదేవ్, శాయిగూడెంలో కొమ్మిడి గోపాల్ రెడ్డి, మందనపల్లిలో తమ్మడి అంజయ్య లు జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం.ఎల్)న్యూడెమోక్రసీ, ప్రజా సంఘాల జిల్లా నాయకులు కల్లెపు అడవయ్య, నేరేడు స్వామి, మామిడాల సోమయ్య,పద్మ సుదర్శన్, చిర బోయిన రాజయ్య, గడ్డం నాగరాజు, ఆర్.సీత, ఇక్కిరి శ్రీనివాస్,వంగాల నర్సింహారెడ్డి,చింతకింది సత్యనారాయణ, పంజాల మురళి, చిర బోయిన కొమురయ్య, సాదుల శ్రీకాంత్,ఇక్కిరి బీరయ్య,ఇ.వెంకటేష్, ఎర్ర మల్లేష్,బరిగే రాములు,గోవింద్ పరమమేష్, మరజోడు కుమార్, దార యాదగిరి, కుర్రి మార్కండేయ, మామిడాల మధు,భూపాల్, తమ్మడి రమేష్,కడకంచి కృష్ణ,ఆర్.ఉదయ్,కొమ్మిడి నర్సింహారెడ్డి, బైరిచంద్రం, కొమ్మిడి గాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు మైనార్టీ స్కూల్ విద్యార్థి ఎంపిక

నవతెలంగాణ-నిడమనూరు

ఈనెల 3 4 5 తేదీలలో మహబూబ్నగర్ జిల్లాలో జరగబోయే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు నిడమనూరు మండల మైనార్టీ స్కూల్ విద్యార్థి షేక్ నఫ్రీద్ ఎంపికయ్యారు. మండలం లోని ముకుందాపురం గ్రామానికి చెందిన విద్యార్థి మండల కేంద్రం లోని మైనారిటీ పాఠశాల లో పదవ తరగతి చదువుతున్నాడు. ఈ నెల 1న హలియా పట్టణ కేంద్రం లోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ పెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలకు మంచి ప్రతిభ కనబరిచి ఎంపికవడం పట్ల పట్ల పాఠశాల ప్రిన్సిపాల్ వెంకట్ రెడ్డి పిఈటి కోటేష్ ముకుందాపురం గ్రామ మాజీ సర్పంచ్ కేశ శంకర్ ప్రత్యేకంగా అభినందించారు.

గౌడ సంఘం నూతన కమిటీ సభ్యులకు సన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌను

ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో సర్వాయి పాపన్న మోకు దెబ్బ , గౌడ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కార్యదర్శి దూడల రమేష్ గౌడ్,బైరి విశ్వనాథంగౌడ్, ఆధ్వర్యంలో గౌడ సంఘం నూతన కమిటీ సభ్యులను శుక్రవారం ఘనంగా శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆలేరు మండల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి సంపత్ కుమార్ గౌడ్, సాగర్‌గౌడ్,,సంతోష్‌గౌడ్, బైరి పాపరాజగౌడ్, బైరి భిక్షపతిగౌడ్,నాసాపేట రాజుగౌడ్,ఆరే అశోక్‌గౌడ్, కృష్ణగౌడ్, నర్సింహులు గౌడ్, ఆరే మల్లేశం గౌడ్,నమిలే రాజయ్యగౌడ్, సుభాష్‌గౌడ్, దూసరి గణేష్‌గౌడ్, గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ 105వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-డిండి

ఏఐటీయూసీ 105వ ఆవిర్భావదినోత్సవ వేడుకలను శుక్రవారం మండలకేంద్రంలో నిర్వహించారు. ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఎన్నో పోరాటాలు చేసి ఎన్నో త్యాగాలు చేసి ఎంతో మంది ప్రాణతర్పణం చేస్తే ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు యనమల్ల నవీన్, వంకేశ్వరం చక్రి , ఏఐటీయూసీ మండల అధ్యక్షులు బుషిపాక లింగమయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు ఎలిమినేటి దేవయ్య, గ్రామపంచాయతీ కార్మిక సంఘం మండల అధ్యక్షులు రామావత్ జోహార్ లాల్, లాలాను, బాలరాజు, మద్దెల పర్వతాలు, భారతి, సుజాత, లలిత, వెంకటయ్య, పరమేష్, తిరుపతయ్య, ఈశ్వరయ్య, శ్రీను, జాంగీర్, అంజయ్య, బుడ్డయ్య నాగరాజు, అనిల్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడలో ఘనంగా దీపావళి వేడుకలు

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ పట్టణం, మండలంలోని వివిధ వార్డుల్లో, వాడల్లో దీపావళి పండుగను గురువారం ఘనంగా నిర్వహించారు. సాయంత్రం ఇళ్లను రంగు రంగుల విద్యుత్ దీపాలు, ఇంటి ముందు ప్రమిదలు వెలిగించి పూజలు చేశారు. దేవాలయాల్లో భక్తులు, పిల్లలు, మహిళలు పిల్లలు పూజల్లో పాల్గొన్నారు. దీప కాంతుల మధ్య పిల్లలు, పెద్దలు భారీగా బాణసంచా కాల్చారు, మిఠాయిలు పంచారు. బాణ సంచా భారీగా కాల్చడంతో వాటి చప్పుళ్ళతో దద్దరిల్లింది. రాత్రి వరకు బాణసంచా కాల్చారు. ఒకరికొకరు పండగ శుభకాంక్షలు తెలుపుకున్నారు. అదేవిధంగా ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బీఎల్ఆర్, మాజీ ఎమ్మెల్యేలు జూలకంటి రంగారెడ్డి, నల్లమోతు భాస్కర్ రావు, తిప్పన విజయసింహారెడ్డి, రేపాల శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, మాజి చైర్మన్ నాగలక్ష్మి భార్గవ్, మెరుగు రోశయ్యలు శుభాకాంక్షలు తెలిపారు.

స్నేహితులు ఆర్థిక సాయం

నవతెలంగాన-చిట్యాల

పదవ తరగతి వరకు చదువుకున్న బండ్ల రాధా తండ్రి బండ్ల మల్లేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. రాధతో కలిసి చదువుకున్న వెలిమినేడు జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన 2011-12 పదవ తరగతి క్లాస్‌మేట్స్ రూ.31,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆరూరి శ్రీశైలం ప్రజాపతి, షేక్ జహంగీర్, మధ్యపురి శ్రీశైలం, ఉయ్యాల శివ, మంకాల మహేష్, శంకర్ పాల్గొన్నారు.


మహిళలపై దాడులకు వ్యతిరేకంగా ఉద్యమించాలి

నవతెలంగాణ-నాంపల్లి

దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొన్ని మండల కేంద్రంలో ఐద్వా మండల కమిటీ ఆధ్వర్యంలో చిరు దివ్వలు వెలిగిద్దాం - చిన్నారులను కాపాడుకుందాం, దేశంలో చిన్నారులపై, మహిళలపై జరుగుతున్న హత్యలులైంగిక దాడులకు వ్యతిరేకంగా మహిళలు మేల్కొని ఉద్యమించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మహిళలతో కలిసి దీపాలు వెలిగించి దీపావళి సంబరాన్ని జరుపుకుని అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల కార్యదర్శి కోరే

బీసీ హక్కుల సాధన రాష్ట్ర ఉపాధ్యాక్షునిగా కళ్లెం కృష్ణ

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యాక్షుడిగా యాదగిరిగుట్ట పట్టణానికి చెందిన కళ్లెం కృష్ణను నియామించారు. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యవర్గం సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కళ్లెం కృష్ణను రాష్ట్ర ఉపాధ్యాక్షులుగా కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకుంది. తన ఎన్నికకు సహకరించిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు టి.వెంకట్రాములు, ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కళ్లెం కృష్ణ మాట్లాడుతూ, బీసీ హక్కుల కోసం, రిజర్వేషన్ల కోసం ఉద్యమాలు కొనసాగిస్తామన్నారు. బీసీలందర్నీ ఐక్యం చేసి, బీసీలకు రావాల్సిన వాటాపై ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని వెల్లడించారు. బీసీల ఐక్యతతోనే రాజ్యాధికారం సాధ్యమన్నారు.